AKANDA BHOOMI

RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 234 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 06-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



వాయుగుండం ఎఫెక్ట్.. ఏపీలో భారీ వర్షాలు



ఆయిల్‌పామ్ పంటలతో నూనె అవసరాలను తీర్చుకోవచ్చు

## తీవ్రమైన ఫ్రస్టేషన్లో జగన్



- ప్రజలు అధికారం అప్పగిస్తే, కల్తీ మద్యంతో హోల్ సేల్ వ్యాపారం చేసిన పెద్దమనిషి జగన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు సర్వేపల్లి ఎమ్మెల్యే, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.
- ప్రమాదకర మద్యంతో అమాయకుల ప్రాణాలు తీసిన వారిని పదవులిచ్చి ప్రోత్సహించిన చరిత్ర ఆయనదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ను విమర్శించారు.

ప్రజలు అధికారం అప్పగిస్తే, కల్తీ మద్యంతో హోల్ సేల్ వ్యాపారం చేసిన పెద్దమనిషి జగన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు మిగతా 2లో

## పూర్వోదయ స్కీంను సద్వినియోగం చేసుకోవాలి

కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పూర్వోదయ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

పూర్వోదయ మిషన్‌లో భాగంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లో రూపొందించుకోవాల్సిన ప్రణాళికలపై సీఎం చంద్రబాబు క్యాంప్ కార్యాలయంలో సమీక్షించారు.

ఉద్యాన పంటలు, మైక్రో ఇరిగేషన్, ఫిషరీస్, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

ఆయా రంగాల్లో అభివృద్ధి సాధించడంతో పాటు వాటిపై ఆధారపడిన వారి జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా చూడాలన్నారు.


ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారా మార్కెట్ పరిధిని విస్తరించాలని, అలాగే రాష్ట్రాభివృద్ధికి మరింతగా తోడ్పడేలా ఉద్యాన, మైక్రో ఇరిగేషన్, ఫిషరీస్, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

**ఏపీలో ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను ప్రోత్సహించాలి**

**సామూహిక పశువుల షెడ్ల నిర్వహణ బాధ్యత డ్వాక్రా సంఘాలకు అప్పజెప్పాలి**

**వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష**

కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పూర్వోదయ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పూర్వోదయ మిషన్‌లో భాగంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లో రూపొందించుకోవాల్సిన ప్రణాళికలపై మిగతా 2లో





ప్రతి రైతును పరిశ్రమలకు అనుసంధానం చేసేలా ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇలా చేయగలిగితే రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లదని చెప్పారు. ఈ మేరకు ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

## 'భారీ కల్తీ మద్యం డంప్ దొరికితే ఎల్లో మీడియాకు కనిపించడం లేదా?'





- నకిలీ లిక్కర్ ప్రకంపనలు: ప్రభుత్వంపై వైసీపీ నేత సంచలన వ్యాఖ్యలు
- ప్రభుత్వ పెద్దలు అక్రమార్జన కోసం చేసే ప్రయత్నాలు వెలుగులోకి వచ్చాయని.. కల్తీ మద్యం పరిశ్రమే బయటపడిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి అన్నారు.
- అధికారంలోకి రావడానికి కూటమి నేతలు చెప్పిందేమిటీ? చేస్తున్నదేమిటీ? అంటూ నిలదీశారు. మిగతా 2లో

## భారీ వర్షాలు.. ల్యాండ్ స్లైడ్ కారణంగా ఏడుగురు మృతి

పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ జిల్లాలో నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి.



పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ జిల్లాలో శనివారం రాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వానలు ఘోర అనర్థాన్ని మిగిల్చాయి.వివిధ ప్రాంతాల్లో వరుసగా చోటుచేసుకున్న మిగతా 2లో

## జపాన్ తదుపరి ప్రధానిగా సనై తకైచీ.. తొలి మహిళా పీఎంగా రికార్డ్ !

అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్‌డీపీ)లో నెలకొన్న అంతర్గత విభేదాల కారణంగా జపాన్ ప్రధాని షిగేరు ఇషిబా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.



అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్‌డీపీ)లో నెలకొన్న అంతర్గత విభేదాల మిగతా 2లో

## పాకిస్థాన్ తో అలాంటి ఒప్పందమేమీ కుదుర్చుకోలేదు

భారత్‌కు ఇబ్బందికరంగా మారే చర్యలు తాము చేపట్టబోమని వెల్లడిభారత్ తమకు చిరకాల మిత్రుడని చెబుతూనే పాకిస్థాన్ తో రష్యా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటోందని, యుద్ధ విమానాలకు ఇంజన్లు సరఫరా చేస్తోందని జరుగుతున్న ప్రచారాన్ని వ్లాదిమిర్ పుతిన్ కొట్టిపారేశారు.



భారత్‌కు ఇబ్బందికరంగా మారే చర్యలు తాము చేపట్టబోమని వెల్లడిభారత్ తమకు చిరకాల మిత్రుడని చెబుతూనే పాకిస్థాన్ తో రష్యా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటోందని, మిగతా 2లో

ఏపీ

## మార్వాడీలకు అండగా ఉంటాం





- హైదరాబాద్‌లో కొంతమంది పనికట్టుకుని మార్వాడీ గోబ్యాక్ అంటూ గొడవలు చేయడం మంచి పద్ధతి కాదని, మార్వాడీలకు బీజేపీ ఎప్పుడూ అండగా ఉంటుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.
- బొల్లారం తుర్కపల్లిలోని కంటోన్మెంట్ బోర్డు స్థలంలో గురు గౌతమ్‌ముని జైన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గోశాల, వెటర్నరీ ఆస్పత్రిని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో కలిసి ఆయన ప్రారంభించారు.

తిరుమలగిరి : హైదరాబాద్‌లో కొంతమంది పనికట్టుకుని మార్వాడీ గోబ్యాక్ అంటూ గొడవలు చేయడం మిగతా 2లో

## కాకా' చూపిన మార్గంలోనే కాంగ్రెస్ సర్కార్ నడుస్తోంది

రాజకీయం.. కాంగ్రెస్ వ్యూహాలు ఖరారు, కీలక సమావేశంలో ఉప ఎన్నికలు, స్థానిక పోరుపై చర్చ

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల సవాళ్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధమవుతోంది.

ముఖ్యంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు, మరియు బీసీ రిజర్వేషన్ల వంటి కీలక అంశాలపై పార్టీ పూర్తి స్థాయిలో దృష్టి సారించింది.

ఈ క్రమంలో, కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఒక కీలక సమావేశం నిర్వహించింది.

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎన్నికల వ్యూహ రచనకు తుది రూపు ఇచ్చే ప్రయత్నం జరిగింది

ఆ వర్గాల ఓటర్లను ఆకట్టుకునేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు

మొత్తం మీద, ఈ సమావేశం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాచరణకు ఒక స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.

**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాకా వెంకటస్వామి..**

**ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని నిరూపించుకోవాలి**

**సమర్థవంతమైన వ్యూహాలతో ముందుకు వెళ్లాలి**

**ఆయన చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల సవాళ్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధమవుతోంది. ముఖ్యంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు, మరియు బీసీ రిజర్వేషన్ల వంటి కీలక అంశాలపై మిగతా 2లో

## వరద బాధితులకు పైసల్లేవ్.. మూసీకి లక్ష కోట్లా?





- కమీషన్ల కోసమే మూసీ రివర్ ఫ్రంట్, ఫ్యూచర్ సిటీ డ్రామాలంటూ ప్రశాంత్ రెడ్డి ఆరోపణ
- హరీశ్ రావును చూసి రేవంత్ రెడ్డి భయపడుతున్నారని వ్యాఖ్య

రాష్ట్రంలో బీజేపీ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని విమర్శ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మిగతా 2లో

## నకిలీ లిక్కర్ తో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

**టీడీపీ పాలనలో కల్తీ మద్యం ఏరులై పారుతోంది**

అన్నమయ్య జిల్లా ఘటనతో టీడీపీ నేతల దందా బట్టబయలైందని వ్యాఖ్యలు

ప్రభుత్వ మద్యం దుకాణాలు తీసేసి సిండికేట్లకు అప్పగించారని ఆరోపణ

విచ్చలవిడి అమ్మకాలతోనూ అబ్కారీ ఆదాయం పెరగలేదన్న జగన్

ప్రభుత్వ ఖజానాకు గండికొట్టారని ఆరోపణ

ములకలచెరువు కేసులో అసలు సూత్రధారులను కాపాడుతున్నారని విమర్శ



మద్యానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన చంద్రబాబు నాయుడు, ఇప్పుడు నకిలీ లిక్కర్ వ్యవహారంలోనూ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత మిగతా 2లో

## బ్యాంకుల వద్ద రూ. 1.82 లక్షల కోట్ల అన్ క్లెయిమ్డ్ ఆస్తులు.. మీ సొమ్ము మీరు తీసుకోండి



'మీ సొమ్ము – మీ హక్కు' పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న నిర్మలా సీతారామన్

ప్రజలు సరైన పత్రాలతో వచ్చి తమ సొమ్ము తీసుకోవాలని సూచన

పౌరులకు అధికారులు అవగాహన కల్పించాలన్న నిర్మలా సీతారామన్

బ్యాంకులు, నియంత్రణ సంస్థల వద్ద రూ. 1.82 లక్షల కోట్ల విలువైన ఆర్థిక వనరులు ఎటువంటి క్లెయిమ్ మిగతా 2లో

## ఉచిత బస్సు ప్రయాణ నష్టాల భర్తీకి కొత్త పథకం

**ఇవ్వని హామీ కూడా అమలు చేశాం**

ఆటో డ్రైవర్లకు ఏటా రూ. 15,000 ఆర్థిక సాయం

విజయనగరంలో పథకాన్ని ప్రారంభించిన హోంమంత్రి అనిత

జిల్లాలో రూ. 3.38 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

ఆటోలో ప్రయాణించి, ఖాకీ చొక్కా ధరించిన మంత్రి

ఎన్నికల హామీ కాకపోయినా అమలు చేస్తున్నట్లు వెల్లడి



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు ఏటా రూ.15,000 చొప్పున ఆర్థిక సాయం అందించే 'ఆటోడ్రైవర్ల సేవలో' పథకాన్ని ఏపీ కూటమి ప్రభుత్వం నేడు ప్రారంభించింది. మిగతా 2లో

## భారీ వర్షాలు.. ల్యాండ్ స్లైడ్ కారణంగా ఏడుగురు మృతి

ల్యాండ్ స్లైడ్‌ల కారణంగా ఏడుగురు మృతి చెందగా, పలువురు అదృశ్యమయ్యారు. ఇంకా అధికారికంగా మృతుల సంఖ్యను ప్రభుత్వం ప్రకటించలేదు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రవాణా పూర్తిగా స్తంభించింది. పర్యాటకుల భద్రత దృష్ట్యా గూరా?లాండ్ టెరిటోరియల్ అడ్మినిస్ట్రేషన్ అన్ని పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించింది. జిల్లా అధికారులు ప్రజలు, పర్యాటకులు తప్పనిసరి పరిస్థితులు తప్ప బయటకు రాకూడదని సూచించారు.దార్జిలింగ్-సిలిగురి మార్గం సహా పలు కీలక రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కుర్సియాంగ్ ప్రాంతంలోని దిలారామ్, విసిల్ ఖోలా వద్ద ప్రధాన రోడ్లు కొండచరియలతో పూర్తిగా మూసుకుపోయాయి. రోహిణి మార్గం కూడా తీవ్రంగా దెబ్బతింది.

## జపాన్ తదుపరి ప్రధానిగా సనై తకైచీ.. తొలి మహిళా పీఎంగా రికార్డ్ !

కారణంగా జపాన్ ప్రధాని షిగేరు ఇషిబా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఎల్‌డీపీ కొత్త అధ్యక్షురాలిగా సనై తకైచీఎన్నికయ్యారు. పార్టీ నాయకత్వం కోసం జరిగిన ఎన్నికల్లో మాజీ ప్రధాని జునిచిరో కొయిజుమి కుమారుడు షింజిరో కొయిజుమిపై తకైచీ గెలుపొందారు. ఆ దేశంలో మెజారిటీ పార్టీ అధినేత పీఎం అవుతారు కాబట్టి తకైచీ ప్రధాని కావడానికి మార్గం సుగమం అయింది. దీంతో ఆమె త్వరలోనే జపాన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టనుండగా దేశ తొలి మహిళా పీఎంగా రికార్డు సాధించనునున్నారు.ఎల్‌డీపీ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన అనంతరం తకైచీ పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రసంగించారు.

## పాకిస్థాన్ తో అలాంటి ఒప్పందమేమీ కుదుర్చుకోలేదు

యుద్ధ విమానాలకు ఇంజన్లు సరఫరా చేస్తోందని జరుగుతున్న ప్రచారాన్ని వ్లాదిమిర్ పుతిన్ కొట్టిపారేశారు. భారతదేశానికి ఇబ్బందికరంగా మారే చర్యలను తాము ఎట్టిపరిస్థితుల్లోనూ చేపట్టబోమని స్పష్టం చేశారు. యుద్ధ విమానాల సరఫరా కోసం పాకిస్థాన్ తో తాము ఎలాంటి ఒప్పందం కుదుర్చుకోలేదని పేర్కొన్నారు. భారత్‌తో పెద్ద ఎత్తున వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తున్న నేపథ్యంలో.. పాక్‌కు మద్దతుగా తాము చర్యలు తీసుకుంటున్నట్లు ప్రచారాలు చేయడం సరికాదని రష్యా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే.. ఈ విషయంపై అధికారిక ప్రకటన చేయకపోవడం గమనార్హం.పాకిస్థాన్ సైన్యం వాడుతున్న జేఎఫ్ -17 ఫైటర్ జెట్ల (చైనా తయారీ) కు అవసరమైన ఇంజన్లను రష్యా సరఫరా చేస్తోందని పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు కథనాలు వెలువరించాయి.

## మార్వాడీలకు అండగా ఉంటాం

మంచి పద్ధతి కాదని, మార్వాడీలకు బీజేపీ ఎప్పుడూ అండగా ఉంటుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బొల్లారం తుర్కపల్లిలోని కంటోన్మెంట్ బోర్డు స్థలంలో గురు గౌతమ్‌ముని జైన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గోశాల, వెటర్నరీ ఆస్పత్రిని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో కలిసి ఆయన ప్రారంభించారు. జైన్ సామాజికవర్గ సభ్యులు గోసేవకు ప్రాధాన్యం ఇచ్చి గోశాల ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. జైనులందరూ సనాతన ధర్మాన్ని, అహింసను పాటిస్తూ సంఘసేవ చేస్తున్నారని, భారతదేశంలో 24 శాతం మంది వ్యాపారులు జైన్ కమ్యూనిటీకి చెందిన వారేనని తెలిపారు. భారతీయ సంస్కృతిలో గోవుకు ప్రత్యేక స్థానం ఉందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు.

## వరద బాధితులకు పైసల్లేవ్.. మూసీకి లక్ష కోట్లా?

మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కమీషన్లు దండుకోవడానికే ప్రభుత్వం మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి డ్రామాలకు తెరలేపిందని విమర్శించారు.రాష్ట్రంలో వరదలతో నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి ప్రభుత్వం వద్ద నిధులు లేవని చెబుతూ, మరోవైపు మూసీ సుందరీకరణకు ఏకంగా లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేయడం దారుణమని ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. ఇది కేవలం కమీషన్ల కోసమే చేపట్టిన పథకమని ఆయన ఆరోపించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా ఆయన వ్యక్తిగత విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేత హరీశ్ రావును చూసి సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నారని, ఆ భయంతోనే ఆయనపై నిత్యం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ప్రశాంత్ రెడ్డి అన్నారు.రాష్ట్ర బీజేపీ నేతలపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రజలు ఎంతో నమ్మకంతో 8 మంది ఎంపీలను గెలిపిస్తే, వారు రాష్ట్రానికి కనీసం 8 యూరియా బస్తాలు కూడా తీసుకురాలేకపోయారని ఎద్దేవా చేశారు. బీజేపీకి ఓటు వేయడం వృథా అని ఆ పార్టీ ఎంపీలే స్వయంగా నిరూపించారని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో బీజేపీ నేతలు ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదని పరిహసించారు.రైతుల సమస్యలపై మాట్లాడుతూ, రాష్ట్రంలో వెంటనే మక్క, సోయా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తీవ్రమైన ఫ్రస్టేషన్లో జగన్ : సోమిరెడ్డి

సర్వేపల్లి ఎమ్మెల్యే, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.ప్రమాదకర మద్యంతో అమాయకుల ప్రాణాలు తీసిన వారిని పదవులిచ్చి ప్రోత్సహించిన చరిత్ర ఆయనదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ను విమర్శించారు. అక్రమాలను కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో సహించదని సోమిరెడ్డి తేల్చిచెప్పారు.సమర్థంగా పనిచేసి మద్యం డంప్ ను పట్టుకున్న వారిని అభినందించాల్సిదిపోయి.. విమర్శలా? అంటూ సోమిరెడ్డి, పులివెందుల ఎమ్మెల్యే జగన్ ను ప్రశ్నించారు. 'మద్యం గురించి జగన్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉంది.అన్నమయ్య జిల్లాలో కల్తీ మద్యం కేంద్రంపై ఎక్సైజ్ శాఖ అధికారులు రైడ్ చేసి పట్టుకున్నారు. కల్తీ మద్యం రాష్ట్రమంతా జరుగుతోందని, సీఎం చంద్రబాబు నాయుడే ప్రోత్సహిస్తున్నారని జగన్ రెడ్డి అర్థం లేకుండా మాట్లాడుతున్నారు.అక్రమాలను మా కూటమి ప్రభుత్వం సహించే పరిస్థితే లేదు. రాష్ట్రంలోని ఒక ప్రాంతంలో జరుగుతున్న కల్తీ మద్యం కేంద్రాన్ని సీజ్ చేయడంతో పాటు నిందితులను అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ప్రభుత్వం, అధికారులు సమర్థవంతంగా పనిచేసినందుకు అభినందించాల్సిందిపోయి నిందలు వేస్తారా?' అంటూ వైఎస్ జగన్ ను సోమిరెడ్డి నిలదీశారు.'వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా జగన్ రెడ్డి సారథ్యంలోనే హెూల్ సేల్ గా కల్తీ మద్యం వ్యాపారం జరిగింది.

## 'భారీ కల్తీ మద్యం డంప్ దొరికితే ఎల్లో మీడియాకు కనిపించడం లేదా?'

ప్రభుత్వ పెద్దలు అక్రమార్జన కోసం చేసే ప్రయత్నాలు వెలుగులోకి వచ్చాయని.. కల్తీ మద్యం పరిశ్రమే బయటపడిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అధికారంలోకి రావడానికి కూటమి నేతలు చెప్పిందేమిటీ? చేస్తున్నదేమిటీ? అంటూ నిలదీశారు.అక్టోబర్ 3న ములకల చెరువులో భారీ కల్తీ మద్యం డంప్ స్వాధీనం చేసుకున్నారు. భారీ కల్తీ మద్యం డంప్ దొరికితే ఎల్లో మీడియాకు కనిపించడం లేదా.?. గత ప్రభుత్వ హయాంలో రూ.3,500 కోట్ల కుంభకోణం జరిగిదంటూ అనేక మందిని అరెస్ట్ చేశారు. మిథున్ రెడ్డికి బెయిల్ ఇచ్చే సమయంలో కోర్టు వ్యాఖ్యలు గుర్తు చేసుకోండి. అధికార దుర్వినియోగపరుస్తూ తప్పుడు కేసులు పెడుతున్నారు.

## వాయుగుండం ఎఫెక్ట్.. ఏపీలో భారీ వర్షాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పై వాయుగుండం ప్రభావం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో వచ్చే మూడు గంటల్లో పలు జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కడప, అనంతపురంలో వర్షం పడే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఈ క్రమంలో ఏపీలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, మరికొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు.ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. అక్కడక్కడ పిడుగులు పడవచ్చని తెలిపారు. 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వివరించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని తెలిపారు. ఇప్పటికే భారీ వర్షాలతో ఏపీలోని పలు జిల్లాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. తిరుపతిలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు.

## ఆయిల్‌పామ్ పంటలతో నూనె అవసరాలను తీర్చుకోవచ్చు

"దేశంలో నూనె ఉత్పత్తుల కొరత ఉంది. విదేశాల నుంచి ఏటా లక్షన్నర కోట్ల విలువైన నూనెలను దిగుమతి చేసుకుంటున్నాం. ఇది దేశీయ అవసరాల్లో 70శాతంగా ఉంది. దేశంలో నూనె అవసరాలను ఆయిల్‌పామ్ పంటల సాగు ద్వారా తీర్చవచ్చు" అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లింగాలపల్లిలో టీఎస్ ఆయిల్‌పామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల స్థాయి ఆయిల్ పామ్ రైతుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా 13 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటలుంటే.. ఇందులో తెలుగు రాష్ట్రాల్లోనే 10లక్షల ఎకరాలు ఉండటం గర్వకారణమన్నారు. వచ్చే మూడేళ్లలో మరో 10 లక్షల ఎకరాల్లో ఈ తోటలను విస్తరించి దేశంలోనే నెం.1 స్థాయికి చేరాలనే కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ప్రస్తుతం మన దేశంలో ఉత్పత్తి అవుతున్న నూనె దేశీయ అవసరాల్లో 30శాతంగానే ఉందని 70% నూనె ఉత్పత్తులు విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు.

## కాకా' చూపిన మార్గంలోనే కాంగ్రెస్ సర్కార్ నడుస్తోంది

పార్టీ పూర్తి స్థాయిలో దృష్టి సారించింది.ఈ క్రమంలో, కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఒక కీలక సమావేశం నిర్వహించింది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎన్నికల వ్యూహ రచనకు తుది రూపు ఇచ్చే ప్రయత్నం జరిగింది.ఈ ముఖ్య సమావేశం సాయంత్రం 4 గంటలకు ప్రజాభవన్‌లో జరిగింది. సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సహా రాష్ట్రంలోని ముఖ్య నాయకత్వం హాజరైంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యాన్ని, స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయ అవకాశాలను సమీక్షించడమే లక్ష్యంగా ఈ చర్చలు జరిగాయి. అలాగే, బీసీ వర్గాలకు సంబంధించి రిజర్వేషన్లపై సరైన విధానాన్ని నిర్ణయించడం, ఆ వర్గాల ఓటర్లను ఆకట్టుకునేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ కీలక భేటీకి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు కూడా హాజరయ్యారు. వీరితో పాటు, ఆయా నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులుగా, కోఆర్డినేటర్లుగా వ్యవహరిస్తున్న పార్టీ నాయకులు కూడా ఈ సమావేశంలో పాలుపంచుకున్నారు. రాబోయే ఎన్నికలను సమష్టిగా ఎదుర్కొనేందుకు, క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని పటిష్టం చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను ఈ సందర్భంగా రూపొందించారు. ఉప ఎన్నిక సహా స్థానిక పోరులో అనుసరించాల్సిన ప్రచార సరళి, నాయకత్వ సమన్వయంపై ప్రత్యేకంగా చర్చించారు.మొత్తం మీద, ఈ సమావేశం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాచరణకు ఒక స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పార్టీకి ఒక సవాల్ కాగా, స్థానిక ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించడం ద్వారా ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని నిరూపించుకోవాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. పార్టీ నాయకులంతా ఏకతాటిపైకి వచ్చి, సమర్థవంతమైన వ్యూహాలతో ముందుకు వెళ్లాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన దివంగత శ్రీ వెంకటస్వామి (కాకా) నిబద్ధత, సేవలు మరువలేనివని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కొనియాడారు.కాకా జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... కాకా బలహీన వర్గాలకు అండగా నిలిచిన తీరును, వారి అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు.కేంద్రంలో, రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన కాలంలో కాకా వెంకటస్వామి చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ముఖ్యంగా, కార్మిక వర్గాల సంక్షేమం కోసం ఆయన ఎంతో పాటుపడ్డారని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి అహర్నిశలు శ్రమించారని ప్రశంసించారు. ఆయన రాజకీయ ప్రయాణం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, వారి హక్కుల పరిరక్షకుడిగా నిలిచిందని పేర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధన కోసం జరిగిన తొలి, మలి దశ ఉద్యమాలలో కాకా వెంకటస్వామి పోషించిన కీలక పాత్రను భట్టి విక్రమార్క ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఆయన చూపిన ధైర్యం, నిబద్ధత యువతరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. కాకా చూపిన స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని స్పష్టం చేశారు.వెంకటస్వామి విగ్రహానికి నివాళు లర్పించిన వారిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులందరూ కాకా సేవలను కొనియాడుతూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.'కాకా' చూపిన మార్గంలోనే నేటి కాంగ్రెస్ సర్కార్ నడుస్తోందని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, దివంగత కేంద్ర మంత్రి గడ్డం వెంకట స్వామి (కాకా) 96వ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌లోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నేతలు పుష్పగుచ్ఛం అర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన కాకా కాంగ్రెస్ పార్టీకి ఆదర్శప్రాయ నేత అని అన్నారు. దళిత, బహుజన వర్గాల పక్షాన ఆయన చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని వెల్లడించారు. ఆయన చూపిన మార్గంలోనే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని, సమాజంలోని ప్రతి వర్గం అభ్యున్నతే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ సీఎల్పీ లీడర్ జానా రెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఇతర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వోదయ స్కీంను సద్వినియోగం చేసుకోవాలి

సీఎం చంద్రబాబు క్యాంప్ కార్యాలయంలో సమీక్షించారు. ఉద్యాన పంటలు, మైక్రో ఇరిగేషన్, ఫిషరీస్, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.ఆయా రంగాల్లో అభివృద్ధి సాధించడంతో పాటు వాటిపై ఆధారపడిన వారి జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా చూడాలన్నారు. ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారా మార్కెట్ పరిధిని విస్తరించాలని, అలాగే రాష్ట్రాభివృద్ధికి మరింతగా తోడ్పడేలా ఉద్యాన, మైక్రో ఇరిగేషన్, ఫిషరీస్, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రధాన పంటలతో పాటు అంతర పంటలు వేయడం ద్వారా కూడా ఆదాయం రెట్టింపయ్యేలా చూడాలన్నారు.అలాగే జాతీయంగా, అంతర్జాతీయంగా ఎక్కువ డిమాండ్ ఉన్న ఉత్పత్తులపై అధ్యయనం చేసి ఆ మేరకు ఎగుమతులకు అనుగుణంగా ఉత్పత్తి చేపట్టాలని సీఎం సూచించారు. భవిష్యత్తులో ఎలాంటి పంటలకు డిమాండ్ ఉంటుందో అంచనా వేసి దానికి అనుగుణంగా ఆ పంటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని చెప్పారు. మన వాతావరణంలో ఏయే పంటలు పండుతాయో అధ్యయనం చేస్తే మన వాతావరణంలో పండించగలిగే అన్ని రకాల పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పించాలని సీఎం వివరించారు.

రైతులను పరిశ్రమలకు అనుసంధానం చేయాలి

ప్రతి రైతును పరిశ్రమలకు అనుసంధానం చేసేలా ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇలా చేయగలిగితే రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లదని చెప్పారు. ఈ మేరకు ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎఫ్పీఓలకు కేంద్రం ఆర్థికంగా అండగా నిలుస్తోందని చంద్రబాబు వివరించారు. ఉద్యాన రంగ రైతులకు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు అందరికీ కలిసి వచ్చేలా ఓ వర్క్ షాప్ నిర్వహించాలని ఆదేశించారు. అన్ని రకాల ఉత్పత్తులకు సర్టిఫికేషన్, ట్రేసబులిటీ వచ్చేలా చూడాలని చెప్పారు.అలాగే ఆక్వా ఉత్పత్తుల సాగు రెట్టింపయ్యేలా చూడాలన్నారు. ఆక్వా కల్చర్ యూనివర్శిటీ ఏర్పాటుపై ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న లాజిస్టిక్స్ ను కూడా పూర్తిగా వినియోగించుకోగలిగితే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చునని, ప్రతి రైతుసేవా కేంద్రం పరిధిలో 2 వేల హెక్టార్ల వ్యవసాయ, ఉద్యాన పంటలు ఉన్నాయని, ఆ రైతు సేవా కేంద్రాల పరిధిలో ఏయే పంటలు ఉన్నాయనే విషయాన్ని విశ్లేషించి రైతులకు అన్ని రకాలుగా అవగాహన కల్పించేలా రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బందిని వినియోగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.క్లస్టర్ ఆధారంగా పశువుల కోసం సామూహిక షెడ్ల నిర్మాణంపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. పశువుల కోసం ఏర్పాటు చేసే సామూహిక షెడ్ల నిర్వహణ, పశు పోషణ బాధ్యతలను డ్వాక్రా సంఘాలకు అప్పగించే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. పశువుల షెడ్ల ఏర్పాటుతో పాటు పాల ఉత్పత్తి యూనిట్లు, చిల్లింగ్ యూనిట్లు, దాణా బ్యాంకులు, బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. పశువుల సంఖ్యను పెంచడం, పాల ఉత్పత్తి పెరిగేలా చూడడం, పశు వ్యాధులను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, ఆ పార్కుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లు ఉండేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన పాండు రంగారావు పటేల్, బస్వరాజ్ పటేల్, మల్లప్ప తదితరులకు మాజీ మంత్రి హరీష్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లా జడ్పీ స్థానం సహా ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతుందన్నారు. "చోటా భాయ్, బడే భాయ్ ఇద్దరిదీ ఒకే తీరు." బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు తెలంగాణకు శత్రువులే, తెలంగాణ పాలిట శకునిలే. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా. 8 ఎంపీలను గెలిపించారన్న కృతజ్ఞత కూడా బీజేపీకి లేదు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలే కేంద్రానికి ప్రాధాన్యం. ఓటు రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతోంది. ఆనాడు దేశవ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే, తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఇవ్వలేదని ఆరోపించారు.నల్లధనం తెచ్చి రూ.15 లక్షలు ఇస్తానన్న హామీ ఏమైంది ? 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు, పేదలందరికీ ఇళ్లు, బుల్లెట్ రైళ్లు వంటి హామీలు ఏమయ్యాయి.

## నకిలీ లిక్కర్ తో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

వైఎస్ జగన్ ఆరోపించారు.అన్నమయ్య జిల్లా ములకలచెరువులో టిడిపి నాయకులు ఏకంగా కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీయే పెట్టి సప్లై చేసిన ఘటన రాష్ట్రంలో మద్యం అక్రమాలకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. రాష్ట్రానికి సంపద పెరగడం సంగతేమోకాని, లిక్కర్ సిండికేట్లతో, నకిలీ మద్యం తయారీల ద్వారా, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి మీ పార్టీనాయకులు గడించిన అక్రమ సంపాదనను పైనుంచి కిందివరకూ వీరంతా పంచుకుంటున్నారు. వ్యవస్థీకృతంగా ఈ దందా కొనసాగుతోందని ఆయన ఒక ప్రకటనలో ఆరోపించారు.లిక్కర్ వ్యవహారంలో మీ వ్యవస్థీకృత నేరాల ద్వారా ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడ్డమే కాదు, ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన డబ్బును మీరు దోచుకుంటున్నారని అన్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దుచేసి విచ్చలవిడిగా మద్యం విక్రయాలను పెంచారు. మార్టులు పెట్టారు, తిరిగి మళ్లీ ఇల్లీగల్ బెల్టుషాపులు తెరిచారు, ప్రతి వీధిలోనూ పెట్టారు, రాత్రిపగలు తేడాలేకుండా లిక్కర్ అమ్మడం మొదలుపెట్టారు. ఇల్లీగల్ పర్మిట్ రూమ్‌లు తెరిచారని ఆయన ఆరోపించారు. కల్తీ లిక్కర్ వ్యవహారాలు కొన్ని నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా వెలుగుచూస్తున్నాయి. ఉత్తరాంధ్రలోనూ, గోదావరి జిల్లాల్లోనూ, ఇప్పుడు రాయలసీమలోనూ ఈ ఘటనలు బయటకు వచ్చాయి. కాని విచారణ, దర్యాప్తు తూతూమంత్రంగానే సాగుతున్నాయి.కారణం, ఈ అక్రమాల వెనుక ఉన్నది మీ బినామీలు అయిన మీ టీడీపీవాళ్లే. దీన్ని అరికట్టాలన్న చిత్తశుద్ధి ఉండిఉంటే, ఇవాళ ములకలచెరువు ఘటన తర్వాత సప్లై చేసిన మద్యం షాపుల్లోనూ, బెల్టుషాపుల్లోనూ విస్తృతంగా తనిఖీలు జరిగి, కల్తీ బాటిళ్లను పట్టుకునేవారు. కాని అలా జరగలేదన్నారు. అన్నమయ్య జిల్లా స్థాయి ముఖ్యనేత, టీడీపీ ఇన్‌ఛార్జి కనుసన్నల్లో ఈ కల్తీమద్యాన్ని తయారు చేస్తే, వీరిని తప్పిస్తూ తూతూమంత్రంగా కేసు నమోదు చేశారని అన్నారు. ఈ కేసులో నిందితుడు, టీడీపీ ఇన్‌ఛార్జి అనచరుడు మద్యం దుకాణంవైపు అధికారులెవ్వరూ కన్నెత్తి చూడలేదన్నారు. మీ సొంత ఆదాయాలకోసం ఇలా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం న్యాయమేనా ? అని ఆయన ప్రకటనలో ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్‌లో అధికార టీడీపీ నేతృత్వంలో వ్యవస్థీకృతంగా నకిలీ మద్యం దందా జరుగుతోందని వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మద్యం సిండికేట్లకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారి, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని, ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారని ఒక ప్రకటనలో విమర్శించారు.అన్నమయ్య జిల్లా ములకలచెరువులో టీడీపీ నేతలు నిర్వహిస్తున్న కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీ పట్టుబడటమే రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలకు నిదర్శనమని జగన్ పేర్కొన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలను ఒక వ్యూహం ప్రకారం రద్దు చేసి, ఆ స్థానంలో టీడీపీ నేతల సిండికేట్లకు అప్పగించారని ఆరోపించారు. "మద్యం దుకాణాలు, బెల్టు షాపులు, అక్రమ పర్మిట్ రూమ్‌లు అన్నీ టీడీపీ నేతలవే. వారే నకిలీ మద్యం తయారు చేసి, వారి దుకాణాల ద్వారా అమ్మి, అక్రమ సంపాదనను పంచుకుంటున్నారు" అని జగన్ విమర్శించారు.మద్యం అమ్మకాలపై కాగ్ నివేదికలను ప్రస్తావిస్తూ జగన్ గణాంకాలను వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో మద్యం అమ్మకాల ద్వారా రూ. 6,782.21 కోట్ల ఎక్సైజ్ ఆదాయం రాగా, 2025-26లో టీడీపీ ప్రభుత్వం వచ్చాక విచ్చలవిడిగా అమ్మకాలు పెంచినా కేవలం రూ. 6,992.77 కోట్లు మాత్రమే వచ్చిందని తెలిపారు. ఇది కేవలం 3.10 శాతం పెరుగుదల మాత్రమేనని, సహజంగా రావాల్సిన 10 శాతం వృద్ధి కూడా లేకపోవడం వెనుక భారీ దోపిడీ దాగి ఉందని ఆరోపించారు. ప్రభుత్వానికి చేరాల్సిన ఆదాయమంతా సిండికేట్ల రూపంలో టీడీపీ నేతల జేబుల్లోకి వెళుతోందని ఆయన పేర్కొన్నారు.ములకలచెరువు ఘటనలో కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని జగన్ ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక ఉన్న జిల్లా స్థాయి టీడీపీ ఇన్‌ఛార్జిని కాపాడేందుకు, విదేశాల్లో ఉన్న వ్యక్తిపై నెపం నెట్టి కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

## ఉచిత బస్సు ప్రయాణ నష్టాల భర్తీకి కొత్త పథకం

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర చీఫ్ మాధవ్ నేడు ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దీనిపై రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత సోషల్ మీడియాలో స్పందించారు. ఇచ్చిన హామీలు అమలు చేయడమే కాకుండా, ఇవ్వని హామీ కూడా అమలు చేసి ఆటోడ్రైవర్లను ఆదుకుంటున్నామని చెప్పారు."గత ఏడాదిన్నరగా పేదల సేవలో తరిస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం... ఇప్పుడు ఆటో డ్రైవర్లకు ఇవ్వని హామీని కూడా అమలు చేసి వారి కష్టాలు తీరుస్తోంది. రాష్ట్రంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వల్ల ఆటోడ్రైవర్లు నష్టపోతారన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆటోడ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సాయం పథకాన్ని ప్రవేశపెట్టారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ 6 హామీలు అమలుతో ప్రజల చేత సూపర్ హిట్ అనిపించుకుంటున్న ప్రభుత్వం... ఇప్పుడు రాజకీయాలకు అతీతంగా ఆటోడ్రైవర్లకు సేవలో పథకాన్ని అమలు చేస్తోంది. విజయనగరంలో నిర్వహించిన 'ఆటోడ్రైవర్ల సేవలో' కార్యక్రమ ప్రారంభోత్సవంలో పాల్గొనడం జరిగింది. విజయనగరం జిల్లాలో ఆటోడ్రైవర్ల కోసం విడుదల చేసిన రూ.3 కోట్ల 38 లక్షల 70 వేల రూపాయల చెక్కును ఆటోడ్రైవర్లకు అందించడం జరిగింది. అంతకుముందు విజయనగరం జిల్లా పరిషత్ అతిథి గృహం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఆటోలో ప్రయాణించాను. కష్టానికి, శ్రామికశక్తికి ప్రతిరూపమైన ఖాకీ షర్ట్ వేసుకోవడం గౌరవంగా అనిపించింది. కార్యక్రమంలో విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ యశస్విని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ, జిల్లా కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు" అని అనిత తన పోస్టులో వివరించారు.విజ్ఞానానికి డిమాండ్ నానాటికీ పెరుగుతోందని అన్నారు. రూ.62,000 కోట్లకుపైగా విలువైన యువత కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని మోదీ ఢిల్లీలో వర్చువల్‌గా ప్రారంభించారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌కు అనుసంధానమైన పథకాలు ఇందులో ఉన్నాయి. అలాగే రూ.60,000 కోట్లతో అమలు చేసే కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత 'పీఎం-సేతు' పథకానికి శ్రీకారం చుట్టారు. బిహార్ రాష్ట్రానికి సంబంధించిన మరికొన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా 1,000 ప్రభుత్వ ఐటీఐలను హబ్ అండ్ స్పోక్ మోడల్‌గా అభివృద్ధి చేయబోతున్నారు. బిహార్‌లో జన నాయక్ కర్పూరీ ఠాకూర్ స్కిల్ యూనివర్సిటీని సైతం మోదీ ప్రారంభించారు. బిహార్‌లో రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విద్యావ్యవస్థ దిగజారిందని, వలసలు పెరిగిపోయాయని మండిపడ్డారు. నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మెరుగుపడిందని, రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని ప్రశంసించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆ పార్టీ కార్యకర్తలు 'జన నాయక్' అని పిలుస్తుండడాన్ని ప్రధానమంత్రి తప్పుపట్టారు. ఓబీసీ నేత, బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ మాత్రమే 'జన నాయక్' అని తేల్చిచెప్పారు.

## బ్యాంకుల వద్ద రూ. 1.82 లక్షల కోట్ల అన్ క్లెయిమ్డ్ ఆస్తులు.. మీ సొమ్ము మీరు తీసుకోండి

చేయబడకుండా నిలిచిపోయాయని, ఆయా సంస్థలు వాటిని అర్హులకు చేరేలా చూడాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం నాడు సూచించారు. గుజరాత్ గాంధీనగర్‌లో మూడు నెలల పాటు జరగనున్న 'మీ సొమ్ము - మీ హక్కు' అనే కార్యక్రమంలో ఆమె ప్రసంగిస్తూ, అవగాహన, ప్రచారం, కార్యాచరణ అనే మూడు అంశాలపై దృష్టి సారించాలని కోరారు.సదరు నిధులకు సంబంధించిన క్లెయిమ్‌లు పరిష్కరించబడని కారణంగా, అవి సరైన లబ్ధిదారులకు చేరకుండా ఉన్నాయని ఆమె తెలిపారు. బ్యాంకు డిపాజిట్లు, బీమా, ప్రావిడెంట్ ఫండ్, షేర్లు మొదలైన రూపాల్లో ఈ నిధులు బ్యాంకులు, ఇతర నియంత్రణ సంస్థల వద్ద ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రజలు అవసరమైన పత్రాలతో వచ్చి తమ సొమ్మును తిరిగి పొందాలని ఆమె సూచించారు. ఈ విషయంలో ప్రభుత్వం కేవలం సంరక్షకుడి పాత్ర పోషిస్తుందని ఆమె స్పష్టం చేశారు.ఎవరూ క్లెయిమ్ చేయని నగదు దీర్ఘకాలంలో ఒక సంస్థ నుంచి మరొక సంస్థకు బదిలీ అవుతూ ఉంటుందని నిర్మలా సీతారామన్ వివరించారు. బ్యాంకుల నుంచి ఆర్బీఐకి, సెబీ నుంచి మరో సంస్థకు ఇలా నగదు మారుతుందని ఆమె తెలిపారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థిక వనరుల కోసం ప్రభుత్వం 'ఉద్గమ్' పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చిందని, దీని ద్వారా పౌరులు తమ సొమ్మును క్లెయిమ్ చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు.పౌరులు తమ సొమ్మును క్లెయిమ్ చేసుకునేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులపై ఉందని నిర్మలా సీతారామన్ నొక్కి చెప్పారు. అవసరమైతే బ్యాంకులు గ్రామాల్లో ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. క్లెయిమ్ చేయని మొత్తాన్ని అర్హులకు చేరేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కేంద్ర మంత్రి విజ్ఞప్తి చేశారు.ఈ పరుగులో పాల్గొన్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ డ్రగ్స్ వినియోగంపై ఆందోళన వ్యక్తం చేస్తూ యువతకు శక్తివంతమైన సందేశాన్ని అందించారు.ఈ రన్ కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, సామాజిక బాధ్యత వైపు వేసిన అడుగుగా ఆయన అభివర్ణించారు. మాదకద్రవ్యాల కోరల్లో చిక్కుకున్న యువత జీవితాలు, వారి భవిష్యత్తు నాశనం అవుతున్నాయని ఆయన గట్టిగా హెచ్చరించారు.మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ, డ్రగ్స్ సమస్యను యువతకు ఎదురవుతున్న అతిపెద్ద ముప్పుగా పేర్కొన్నారు. డ్రగ్స్ కేవలం ఆరోగ్యాన్ని మాత్రమే కాక, అత్యంత కీలకమైన విద్య, మరియు విద్యార్థులలోని సహజమైన ప్రతిభను కూడా అడుగంటిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తును నిర్మించాల్సిన యువశక్తి మాదకద్రవ్యాలకు బానిసలైతే అది సమాజానికి తీరని నష్టమని ఆయన అన్నారు.

అఖండ భూమి

సోమవారం 06-10-2025

# బీహార్ ఎన్నికల్లో శంకరాచార్య పోటీ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ఈ ఏడాది చివరిలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయనున్నట్లు జ్యోతిష్య పీఠానికి చెందిన శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి ప్రకటించారు. గో రక్షణ, సనాతన సంప్రదాయాల పరిరక్షణ లక్ష్యంగా బెట్టియాలోని అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెడతామని తెలిపారు. గోవును 'జాతీయ మాత'గా ప్రకటించాలనే తమ డిమాండ్పై స్పష్టమైన స్పందన రాలేదని ఆయన ఆరోపించారు.

# అక్టోబర్ 8, 9 తేదీల్లో భారత్ సందర్శించను న్న బ్రిటన్ ప్రధాని కీర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ అక్టోబర్ 8, 9 తేదీల్లో తన తొలి అధికారిక పర్యటనలో భారత్ ను సందర్శిస్తారని విదేశాంగ శాఖ తెలిపింది. ముంబైలో జరిగే 6వ గ్లోబల్ ఫిన్టెక్ ఫెస్ట్లో ఇద్దరు నాయకులు కీలక ప్రసంగాలు చేయనున్నారు. జూలై 23 నుంచి 24 వరకు ప్రధానమంత్రి మోదీ, బ్రిటన్ సందర్శించిన తర్వాత ఇది జరిగింది.

# గురువంటే అజ్ఞానాంధకారాన్ని చిదిమి

వెలుగులు పంచే జ్ఞానకిరణం.

అధ్యాపకుడంటే నిరంతర అధ్యయనంతో తనను తాను సరికొత్తగా ఆవిష్కరించుకునే ప్రతిభామూర్తి. ఉపాధ్యాయుడంటే నిత్య చదువరిగా అక్షరమూర్తిగా నిత్యం వెలుగుతూ విద్యార్థి దీపాలను వెలిగించే అఖండ దీపం. ఆచార్యుడంటే తాను ఆచరిస్తూ,అనుసరిస్తూ మార్గదర్శనం చేసే తొవ్వా పువ్వు. శిష్యుల నుదిటి తిలకం. పాఠాలు మాత్రమేనా! జీవిత పాఠాలూ బోధించే ప్రజ్ఞాశాలి. ఆయన వాక్కు ఓ భవ్య సందేశం. ఆయన ఆయణం ఓ దివ్య పథం. ఆ మాటల్లో ఉంటుంది మహత్తు. ఆ చేతల్లో ఉంటుంది నిపుణత. ఆయన ఒక శిల్పి ఎన్ని మెదళ్లను చెక్కాడో! రాళ్ళను రత్నాలుగా మలచి నగిషీలు పొదిగిస్తాడు. మనిషినిజి మనీషగా నిలబెడుతూ రేపటి సూర్యుళ్ళను తయారు చేస్తాడు. ప్రగతిశీల దృక్పథంతో శాస్త్ర సాంకేతికతను జోడిస్తూ వాస్తవికతను ఆవిష్కరిస్తాడు. విశాల ప్రపంచాన్ని జ్ఞాన చక్షువుతో దర్శింప చేస్తాడు. సత్యాన్ని నిర్భయంగా ప్రకటిస్తాడు. ఇన్ని మాటలు ఎందుకు! తానే ఒక నడిచే గ్రంథాలయం. దివారాత్రులు వెలిగే అక్షర దీపం. ఆ గురువుకు జేజేలు. ఆ ఒజ్జకు జేజేలు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా...

# శ్రీ సాయిబాబా ఆలయ 25వ వార్షికోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలి

ఆలయ కమిటీ చైర్మన్ పరమేష్....



**ఆలేరు అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ సాయిబాబా ఆలయ 25వ వార్షికోత్సవాన్ని అక్టోబర్ 7న నిర్వహిస్తున్నామని ఆలయ ట్రస్ట్ చైర్మన్ బొట్ల పరమేశ్వర్ చెప్పారు. ఆదివారం నాడు ఆలయంలో ఆయన నూతన ఆలయ కార్యవర్గాన్ని ప్రకటించారు. వైస్ చైర్మన్ గా కామిటికారి అశోక్, సముద్రాల సత్యం, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ ఐడియా, కార్యనిర్వాక కార్యదర్శిగా ఐత వెంకటేశ్వర్లు, కోశాధికారిగా మురారి శెట్టి రాజేశ్వర్, సహా కోశాధికారిగా సీత నవీన్, కార్యవర్గ సభ్యులుగా ఎలగందుల శ్రీనివాస్, కందుల నరసింహారావు, చొల్లేటి ప్రకాష్, ముష్కి శ్రీనివాస్ రెడ్డి, మురారి శెట్టి వెంకటేశ్, న్యాయ సలహాదారులుగా ప్రముఖ న్యాయవాది మొగుళ్ళ రాజిరెడ్డి, అకౌంట్స్ అండ్ ఎడిటింగ్ కమిటీ సభ్యులుగా మడిపల్లి సత్యం లను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ వార్షికోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి, స్వామివారి ఆశీర్వచనం పొందాలని కోరారు....

# జగదీశ్వర్ రెడ్డిని కలిసిన మల్లేశం....



**హైదరాబాద్ అక్టోబర్ 5. (అఖండభూమి న్యూస్):** మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిని ఆదివారం నాడు హైదరాబాదులోని ఆయన నివాసంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేశం మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# వాడపల్లిలో దామోదర్ రెడ్డి అస్థికల నిమజ్జనం





**తుంగతుర్తి అక్టోబర్ 5. (అఖండభూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సూర్యాపేట, తుంగతుర్తి ఎమ్మెల్యే రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అస్థికలను ఆదివారంనాడు వాడపల్లిలోని కృష్ణ, తుంగభద్ర, మూసి సంఘంలో ఆయన కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి నిమజ్జనం చేశారు. ఆదివారం నాడు వాడపల్లి క్షేత్రంలో కుమారుడుతో పాటు కుటుంబ సభ్యులు హాజరై అర్చకుల వేదమంత్రోచనాల నడుమ శాస్త్రోక్తంగా కృష్ణా నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి సోదరులు గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, దామోదర్ రెడ్డి మేనల్లుడు జన్నారెడ్డి ప్రతాప్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అంజాద్ అలీ, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, అర్చకులు శ్రీరామ కవచం నాగయ్య శాస్త్రి, కాశీ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు....

# సబితా ఇంద్రారెడ్డిని కలిసిన క్యామ....





**ఆలేరు అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డిని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేష్. అనంతరం తుర్కెంజెల్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లికి చెందిన కొండ్రు రవీ కుమార్ మరణించిన విషయం తెలుసుకున్న ఆయన హుటాహుటిన రవికుమార్ నివాసానికి వెళ్లి, ఆయన పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రవికుమార్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# పిల్లలకు ఆ దగ్గు సిరప్ వాడొద్దు..!

తెలంగాణ ప్రజలను అలర్ట్ చేసిన డీసీఏ..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** తమిళనాడులోని కాంచీపురం జిల్లాకు చెందిన శ్రేసన్ ఫార్మా మే నెలలో తయారు చేసిన బ్యాచ్ ఎస్ ఆర్-13 నుండి వచ్చిన కోల్డ్రిఫ్ సిరప్‌ను వాడటం వెంటనే ఆపాలని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డి సి ఏ) ప్రజలను కోరింది.ఈ బ్యాచ్‌లోని సిరప్‌లలో మూత్రపిండాల వైఫల్యానికి కారణమయ్యే విషపూరిత పదార్థం డైథిలిన్ గ్లైకాల్ (డి సి జి) కలుషితమై ఉండే అవకాశం ఉందా అనే దానిపై దర్యాప్తు జరుగుతోందని తెలిపింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో అనేక మంది పిల్లల మరణానికి కోల్డ్రిఫ్ సిరప్ వినియోగంతో సంబంధం ఉందన్న నివేదికల నేపథ్యంలో ఈ హెచ్చరిక జారీ చేయబడింది. పారాసెటమాల్, ఫినైల్ఫ్రైన్ హైడ్రోక్లోరైడ్, క్లోర్‌ఫెనిరమైన్ మలేట్‌లను కలిగి ఉన్న ఈ ఔషధంలో విషపూరితమైన డీఈజీ కలిపినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఉత్పత్తిని ఎవరైనా స్వాధీనం చేసుకున్నట్లయితే స్థానిక బీసీఏ అధికారులకు లేదా నేరుగా తెలంగాణ డి సి ఏ కి నివేదించాలని డి సి ఏ ప్రజలను కోరింది. పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేసే టోల్-ఫ్రీ నంబర్ 1800-599-6969 ద్వారా నివేదికలు ఇవ్వవచ్చు. తెలంగాణలో ఈ బ్యాచ్ సరఫరా మరియు పంపిణీని ట్రాక్ చేయడానికి తమిళనాడు డీసీఏతో సమన్వయం చేసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభావిత బ్యాచ్ యొక్క ఏవైనా స్టాక్‌లను గుర్తించి స్తంభింపజేయడానికి ఫార్మసీలు, హోల్‌సేల్ వ్యాపారులు, ఆసుపత్రులను అప్రమత్తం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి. ప్రజా భద్రతను నిర్ధారించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అథారిటీ తెలిపింది. పౌరులు, రిటైలర్లు, ఆరోగ్య సంరక్షణ సంస్థలు అప్రమత్తంగా ఉండాలని మరియు తదుపరి ఆరోగ్య ప్రమాదాలను నివారించడానికి ఉత్పత్తి యొక్క ఏవైనా అనుమానిత నిల్వలను నివేదించాలని విజ్ఞప్తి చేసింది..

# వాహనాల చాలంల విషయంలో కఠినంగా మారనున్న నిబంధనలు



నిర్లక్ష్యం చేస్తే లైసెన్స్ రద్దు....

కేంద్ర రవాణా శాఖ ముసాయిదా విడుదల....

**ఆలేరు అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** చాలాన్లు కట్టకుండా నిర్లక్ష్యం చేస్తే, వాహనదారుల లైసెన్సు రద్దు అవుతుందని కేంద్ర రవాణా శాఖ ముసాయిదా ప్రకటనలో తెలిపింది. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనం నడుపుతూ, తమ వాహనపై ట్రాఫిక్ చాలన్ పడిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారికి కేంద్ర రవాణా శాఖ కఠిన నిబంధనలు విధించింది. వాహనదారులు అప్రమత్తం కావాల్సిన సమయం ఆసన్నం అయ్యింది. పెండింగ్ చాలన్లు ఎన్ని ఉన్నా పోలీసులు ఆపినప్పుడు, తర్వాత చెల్లిస్తాం అనుకునే విధానం ఇకనుండి ఉండదు. చాలా పడిన 45 రోజుల్లో గా చెల్లించాలి, లేదంటే వాహనదారుల లైసెన్స్ రద్దు అవుతుందని నూతన నిబంధనలో తెలిపింది. ఐదు చాలంలకు మించి పెండింగ్లో ఉంటే వాహనదారుని లైసెన్స్ రద్దయినట్లు, వారి చరవానికి మెసేజ్ వస్తుంది. డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ కాకపోవచ్చు కూడా అని తెలిసింది. నీ వాహనాన్ని ట్రాఫిక్ సిబ్బంది ఫీడ్ చేసే అవకాశం ఉందని నిబంధనలో చెప్పింది. పెండింగ్ చాలా విషయంలో కేంద్రం కఠిన చర్యలు ప్రతిపాదిస్తూ జాతీయ మోటర్ వాహన రూల్స్ 1989 లో కేంద్ర రవాణా శాఖ నిర్ణయం తీసుకుందని ఈ సందర్భంగా గుర్తు చేసింది. ఈ మేరకు కేంద్ర రవాణా శాఖ ముసాయిదా రూపంలో నోటిఫికేషన్ ను తాజాగా విడుదల చేసింది. చాలాన్ల జారీ, చెల్లింపు, ఆపిల్ చేయడం అంటే అంశాలను డిజిటల్ మానిటరింగ్, ఆటోమేషన్ ఆధారంగా వేగవంతం చేయాలని సూచించింది. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారుల సంబంధించిన అధికారులు మూడు రోజుల్లోగా ఎలక్ట్రానిక్ రూపంలో నోటీసు జారీ చేయాలని చెప్పింది. ఫిజికల్ రూపంలో 15 రోజుల్లోగా నోటీసులు పంపించాలని స్పష్టం చేసింది. నూతన నిబంధనలు ఇవే.... మోటర్ వాహన చట్టం కింద ఒక వాహనంపై ఐదు లేదా అంతకంటే ఎక్కువ చాలా అందంగా జారీ అయితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయవచ్చునని తెలిపింది. చాలాన్ చెల్లించడానికి ప్రస్తుతం ఉన్న 90 రోజుల గడువును 45 రోజులకు కుదించింది. ఈ గడువు దాటితే సదర్ వాహనాన్ని అమ్మడం కుదరదు. డ్రైవింగ్ లైసెన్స్ లో మార్పులకు, రెన్యువల్కు కానీ వీలు ఉండదు. కాలం కట్టకపోతే వాహనాన్ని స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు ఉంటుందని తెలిపింది. ప్రస్తుత నిబంధన ప్రకారం వాహనం ఎవరు నడిపిన, నిబంధనలు అతిక్రమిస్తే వాహన యజమాని పేరు పైనే చాలా జారీ అవుతుందని చెప్పింది. ఇకపై తమ వాహనం నడిపిన వ్యక్తిని బాధ్యుడిగా చేయనున్నారు. సదర్ వాహనదారులు అప్రమత్తంగా ఉండి, జాతీయ వాహన చట్టం పరిధిలో వాహనాలు నడిపి, ఇబ్బందులు పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉంది....

# అన్నా అంటే నేనున్నానని చేయూతనిచ్చే : పున్న కైలాస్ నేత !!

ప్రజలకు దసరా, దీపావళి పండుగ శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత

మునుగోడు నియోజకవర్గ ప్రతినిధి కురుపాటి గణేష్



**మునుగోడు/అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ఉద్యమ నాయకుడు, నిత్యం ప్రజలలో ఉండే ప్రజా నాయకుడు, జనహృదయనేత మునుగోడు ముద్దుబిడ్డ పున్న కైలాస్ నేత ఆపద సాపద ఉండి అన్నా అని పిలిస్తే బదుగు, బలహీన వర్గాలకు చెందిన బిడ్డగా తాను ఎప్పుడు నేనున్నా అని...వారి ముందు ఉంటానని పున్న కైలాస్ నేత అన్నారు మునుగోడు నియోజకవర్గ ప్రజలకు దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు..తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము కాకుండా ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి తన సమస్యల పరిష్కారానికి వంతు కృషి చేస్తూనే ఉంటానని తెలిపారు.. ఆయన ఆదివారం అఖండ భూమి ప్రతినిధితో మాట్లాడుతూ తెలిపారు..

# నేటితరం నాయకులకు కాకా ఆదర్శనీయం....

మహిళా కార్పొరేషన్ చైర్మన్ శోభరాణి....






**ఆలేరు అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, దేశ రాజకీయాలలో తనదైన పాత్ర వహించిన గడ్డం వెంకటస్వామి అలియాస్ కాకా నేటితరం యువతరానికి ఆదర్శనీయులని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ అన్నారు. ఆదివారం నాడు వెంకటస్వామి జన్మదినం సందర్భంగా హైదరాబాదులోని ట్యాంక్ బండి పై గల ఆయన స్మారక విగ్రహానికి మంత్రి వివేక్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించింది. అనంతరం ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటస్వామి అభిమానులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# ఘనంగా దుర్గమ్మ సారి ఊరేగింపు

వెదురుపల్లి గ్రామంలో





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల వెదురుపల్లి గ్రామం లో విజయదశమి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి అమ్మవారిని తీసి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రతిరోజు అభిషేకములు పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారి సారే ఊరేగింపు శనివారం నిర్వహించారు అంతేకాకుండా సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు భజనలు కోలాటములు వివిధ పౌరాణిక వేషధారణలతో అలరింప చేసే విధంగా కార్యక్రమములు చేపట్టి నారు మహిళలు అమ్మవారికి సారే బిందెలతో పురవీధులలో ఊరేగింపుగా సంబరంతో వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు భవానీలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఏడవ తేదీ మంగళవారం శ్రీశ్రీశ్రీ నల్లగొండ అమ్మవారి పండగ



**నాతవరం గ్రామంలో**


**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో తాండవ కాలు గట్టున వెలసిన శ్రీ శ్రీ శ్రీ నల్లగొండ అమ్మవారి పండగ ఈనెల 7వ తేదీ మంగళవారం జరుపుటకు ఆలయ ధర్మకర్త పోలిరెడ్డి చిన్నరాజు నిర్ణయించినందున మంగళవారం వేకు జామునే అమ్మవారికి పూజలు అభిషేకములు నిర్వహించబడతాయని అనంతరం భక్తులకు సౌకర్యార్థం అన్ని సౌకర్యములు ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు మంగళవారం రెండు గంటల నుండి నాతవరం ఆదిత్య కొత్త కళ్యాణ మండపం దగ్గర గ్రౌండ్లో గుర్రపు పరుగు పోటీలు నిర్వహిస్తున్నామని ప్రజలంతా సహకరించి వాటిని దిగ్విజయం చేయాలని అనంతరం నాలుగు గంటల కు కొత్త వీధి నుండి అమ్మవారి సంబరం మొదలవుతుందని సంబరంలో శక్తివసములు గోపాల గోపాల పౌరాణిక నృత్య కార్యక్రమాలు కోలాటములు భజనలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఈ కార్యక్రమాలు గ్రామ పెద్దలు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు విచ్చేసి అమ్మవారి ని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని చినరాజు కోరారు

# సర్వీస్ రోడ్డు నిర్మాణాన్ని మూలస్థానం వరకు పొడిగించాలి.



**ఆలమూరు, అక్టోబర్5(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం మడికి నుంచి చొప్పెల్ల వరకు జాతీయ రహదారిని ఆనుకుని మంజూరైన సర్వీస్ రోడ్డును మూలస్థానం వరకు పొడిగించాలని తెలుగుదేశం మండల అధ్యక్షులు ఈదల సత్తిబాబు అన్నారు. ఈ అంశాన్ని ఆదివారం మూలస్థానం విచ్చేసిన ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో చర్చించారు. జాతీయ రహదారి అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకుని వెళ్లాలని ఆయన వీర్రాజును కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మాదిగలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.







**రామన్నపేట అక్టోబర్ 5.(అఖండభూమిని న్యూస్):** విజయదశమి పర్వదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని నిదాన్ పల్లి, దుబ్బాక గ్రామాలలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులపై ఇతర వర్గాలు దాడి చేయడం అత్యంత హియనీయమని ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు స్వామి మాదిగ అన్నారు. మాదిగల పై దాడి చేసిన వారిపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాదిగ సామాజిక వర్గం బిడ్డలపై కులద్వేషంతోనే దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. సంఘటన విషయం తెలుసుకున్న అనంతరం దండోరా జిల్లా నాయకత్వం రామన్నపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలని కోరారు. పోలీసులు ఆలస్యం చేస్తే మాదిగల అందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం దాడిలో గాయపడిన వారిని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, సీనియర్ నాయకులు, తొలి తరం ఎంఎస్పి నాయకులు ఈర్లపల్లి మల్లన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.....

# 45 రోజుల్లో చలాన్ కట్టకపోతే బండి సీజ్!!



**మునుగోడు/హైదరాబాద్ అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** మోటారు వెహికిల్స్ రూల్స్-1989లో కేంద్రం కీలక సవరణలు ప్రతిపాదించింది.నిబంధనలపై అభ్యంతరాలు, సూచనలు ఉంటే రవాణాశాఖ అదనపు కార్యదర్శికి పంపొచ్చని కేంద్రం పేర్కొంది.ఐదుకు మించి చలాన్లుంటే వాహనదారుడి లైసెన్స్ రద్దు చేసే అవకాశం 45రోజుల్లో (ప్రస్తుతం 90 రోజులు) చలాన్ కట్టకపోతే వాహనం సీజ్ చలాన్లు ఆలస్యం చేస్తే ఆ వాహనంపై లావాదేవీలు జరపకుండా నిబంధన,రూల్స్ అతిక్రమిస్తే 3రోజుల్లో నోటీసులు..


# ఆలమూరు ప్రైవేట్ స్కూల్స్ కి అప్స ఐకాన్ అవార్డులు





**ఆలమూరు, అక్టోబర్ 5(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం ప్రైవేట్ స్కూల్స్ అయిన శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్, నర్సిపూడి అధినేత కామిరెడ్డి గాంధీ మరియు బ్లూ బెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కొత్తూరు అధినేత ఈడుపుగంటి పద్మావతి లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసోసియేషన్ అప్స ఐకాన్ అవార్డులు ఎంపికయ్యారు. ఆదివారం విజయవాడలో జరిగిన ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం మరియు అకాడమిక్ అచీవర్ సెలబ్రేషన్స్ సందర్భంగా వీరికి ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిషోర్ చేతుల మీదగా అవార్డులు ప్రధానం చేశారు. వీరు ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ బలోపేతానికి వీరి అనుభవమునకు గుర్తింపు గా ఈ అవార్డులు ఇచ్చినట్టుగా ఆలమూరు మండలం ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొబ్బా ఆదినారాయణ తెలిపారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపిన వారిలో రాష్ట్ర అప్స కమిటీ సభ్యులు పెదపాటి సీతారాం,జిల్లా ప్రైవేట్ స్కూలు అసోసియేషన్ అధ్యక్షులు గుండు తాతరాజు, మండపేట జోనల్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు జోనల్ సెక్రటరీ అక్షర స్కూల్ అధినేత వంక రాంబాబు, సిద్ధార్థ ఆలమూరు ముల్లారావ్, ద్వారపూడి సిద్ధార్థ స్కూల్ అధినేత శ్రీనివాస్, ఎంపీఎస్ స్కూల్ వల్లూరి చిన్నారావ్, శాంతి కాన్వెంట్ అధినేత రామకృష్ణ,కపిలేశ్వరపురం మండలం ప్రైవేట్ స్కూలు అధినేతలు బాబులు ప్రసాదు, భద్రరావు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఆయా గ్రామల ప్రజాప్రతినిధులు పలువురు అభినందనలు తెలియజేశారు

# ఎమ్మెల్యే బండారు పిఆర్ఓగా ప్రసాద్ నాయుడు



**ఆలమూరు, అక్టోబర్ 5(అఖండ భూమి న్యూస్):** కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నియోజకవర్గ పిఆర్ఓ (ప్రజా సంబంధాల అధికారి) గా ప్రసాద్ నాయుడును నియమించారు. వాడపాలెంలోని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలసి తనను పిఆర్ఓగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రసాద్ నాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజా సంబంధాల విభాగం ద్వారా పార్టీ కార్యక్రమాలు ప్రజా సమస్యలు సమర్థవంతంగా మీడియాలో ప్రతిఫలించేలా కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో అనుసంధానం చేసుకుంటూ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా ప్రచారం అయ్యేలా తన వంతు సహకారం అందిస్తానని ప్రసాద్ నాయుడు తెలిపారు.

అఖండ భూమి
సోమవారం 06-10-2025

# ఖార్జుర పండు తింటే ఆరో గ్యానికి ఎంతో మేలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** చలికాలంలో ఖర్జూరాలను రోజూ తినాలి. ఉదయాన్నే పరగడుపునే 4 ఖర్జూరాలను తింటేచాలు. కాలంమారుతున్న కొద్దీ మన ఆహారపు అలవాట్లను కూడా మార్చుకోవాల్సి ఉంటుంది. కాలానికి అనుగుణంగా శరీరంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటాయి, ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాల్సి ఉం టుంది. దీంతో ఎలాంటి అనా రోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయి.ముఖ్యంగా చలి కాలంలో మన ఆరోగ్య విషయంలో ఎన్నో జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. చలికాలంలో వాతావరణంలో ఉష్ణోగ్రతలు పూర్తిగా పడిపోవ టం వల్ల వీలైనంత వరకు మనశరీరాన్ని వెచ్చగా ఉంచటం కోసం ప్రయత్నం చేయాలి. ఈ క్రమంలోనే చలికాలంలో ఖర్జూరాలు మన శరీరానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. ఖర్జూరాలను తీసుకోవటం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.ఖర్జూరాలను పోషక విలువల రారాజు అని చెప్పవచ్చు. ముఖ్యంగా రక్తహీనత సమస్యతో బాధపడే వారికి ఖర్జూరాలు ఒక వరం. ఇందులో ఐరన్ అధికంగా ఉండటం వల్ల రక్తహీనత సమస్యతో బాధపడేవారికి ఖర్జూ రాలు ఎంతో మేలు చేస్తాయి. వీటిని తింటే రక్తం బాగా తయారవుతుంది. .ముందు రోజు రాత్రి ఖర్జూరాలను నానబెట్టి మరుసటి రోజు ఉదయం పరగడుపున ప్రతి రోజూ రెండు ఖర్జూరాలను తినడం వల్ల గుండె సమస్యలు మీద చాలామంది మలబద్ధకం, జీర్ణక్రియ సమస్యలతో సతమతం అవుతుంటారు. చలికాలంలో ఈ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. కనుక అలాంటి వారు ప్రతి రోజూ రాత్రి రెండు లేదా మూడు ఖర్జూరాలను తిని పడుకోవడం ద్వారా ఎలాంటి జీర్ణక్రియ సమస్యలు లేకుండా జీర్ణక్రియను మెరుగు పరుచుకోవచ్చు. దీంతోపాటు మలబద్ధకం కూడా తగ్గుతుంది. మరుసటి రోజు ఉదయం వరకు ఆహారం పూర్తిగా జీర్ణమవుతుంది. సుఖ విరేచనం అవుతుంది. చలికాలంలో ప్రతి ఒక్కరినీ దగ్గు, జలుబు వంటి సమస్యలు వెంటాడుతుంటాయి. ఇలాంటి సమస్యలతో సతమత మయ్యేవారు ఒక గ్లాస్ నీటిలో రెండు ఖర్జూరాలు, 5 నల్ల మిరియాలు వేసి బాగా మరిగించి ఆ తర్వా త ఆ నీటిని వడబోసి తాగటం ద్వారా.. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం పొందవచ్. ఆస్త మాసమస్యతో సతమతమయ్యే వారికి ఖర్జూరాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. బాలింతలు ఖర్జూరాలను తీసుకోవడం వల్ల పిల్లలకు సరిపడా పాలు ఉత్పత్తి అవుతాయి. ఈ విధంగా ఖర్జూరాలతో ఎన్నో ప్రయోజనాల ను పొందవచ్చు.సుగర్ పేషెంట్స్ డాక్టర్ సలహాతో వాడాలి.

# సిపిఎం అభ్యర్థుల గెలుపుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం...**





**గుండాల అక్టోబర్ 5. (అఖండభూమి న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించి, గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం కోరారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండల కమిటీ సమావేశం బత్తిని బిక్షపతి అధ్యక్షతన జరగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నేటి వరకు సిపిఎం తరుపున ప్రజాప్రతినిధులుగా సారథం వహించిన నాయకులు ఎలాంటి అవినీతి, ఆరోపణలకు తావు లేకుండా, సమగ్ర అభివృద్ధి దేయంగా పనిచేశారని గుర్తు చేశారు. కుండాల మండలంలో మెరుగైన విద్య, 24 గంటల వైద్యం, రోడ్ల మరమ్మత్తులు, సాగునీరు, గ్రామాల్లోని రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, కార్మికుల పక్షాన, వారి సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహించి, ముందుంటుందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఉండాల మండల ప్రజలు డబ్బు, మద్యం, అమలు కానీ హామీలకు మోసపోకుండా, చైతన్యంతో ఆలోచించి, నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించి, గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజు, మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ, ఎండి ఖలీల్, కొలిచెలిమ అబ్బయ్య, తూనం సైదులు, తదితరులు పాల్గొన్నారు....

# కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పోలీస్ కమిషనర్



**ప్రతినిధి ముఖీద్ బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండల కేంద్రంలో ఆదివారం నాడు నిజామాబాద్ జిల్లా కమిషనర్ కమ్మర్ పెల్లి పోలీస్ కార్యాలయం కి సందర్శించడం జరిగింది కమ్మర్పల్లి ఎస్సై జి అనిల్ కుమార్ సిబ్బందితో కమిషనర్ గారికి ఘన స్వాగతం పలికారు జిల్లా కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం అధికారులు సిబ్బంది ఎన్నికలకు సిద్ధంగా ఉండాలిపోలీస్ ఇమేజ్ పెంచే విధంగా ప్రతీ సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలినేడు ఆదివారం నాడు మధ్యాహ్నం సమయంలో గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పిసాయి చైతన్య, ఐ.పీ.ఎస్., గారు కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది స్థానిక ఎన్నికలు సజావుగా జరగడానికి కావలసిన అన్నిరకాల ముందస్తూ ఏర్పాట్లను చేసుకోవాలని గత ఎన్నికలలో చెడు నడత కలిగిన వారిని ముందుగానే గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు పోలీస్ స్టేషన్ పరిదిలో గల పోలింగ్ స్టేషన్స్ మరియు పోలింగ్ లోకేషన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రతి పోలింగ్ స్టేషన్ ను తప్పనిసరిగా సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకొని ఉండాలనిపోలింగ్ కేంద్రాలలో ఉండవలసిన కనీస వసతుల గురించి సమాచారం అందించాలని అన్నారు అనంతరం పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల బ్యారక్ లను తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు పోలీస్ విభాగము నిర్విరామముగా నిర్వహిస్తున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు ప్రజల యొక్క భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు ఇవ్వడం జరిగింది కమ్మర్పల్లి %ూా% పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని ,ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి అట్టి గ్రామాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్ జిల్లా బోర్డర్ సరిహద్దు లో ఉన్నందున అక్కడి నుండి ఇక్కడికి వచ్చి వెళ్లే వారిపై నిఘా వ్యవస్థ పటిష్ట పరిచి అక్కడి పోలీసు సిబ్బందితో సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని ఆదేశాలు జారిచేసారు ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసిచేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారుగేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు మరియు సిబ్బంది 24%శ%7 తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు ఈ సందర్భంలో భీంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ పి సత్యనారాయణ, కమ్మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ జి.అనిల్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ మరియు కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# తె ర వే ఆధ్వర్యంలో జలవిలయం పుస్తకావిష్కరణ

**- కామారెడ్డి వర్ష బీభత్సాన్ని రికార్డ్ చేసిన జలవిలయం పుస్తకం**

**- తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్**




**- కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల కామారెడ్డి జిల్లాను అతలాకుతలం చేసిన వర్ష బీభత్స రోదనను భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కవులు తమ కవిత్వంతో వివరించిన పుస్తకం "జలవిలయం" లో అనేక సూచనలు ఉన్నాయని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు. శనివారం కామారెడ్డి లోని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో కామారెడ్డి వర్ష బీభత్సం - - - కవిత్వం జలవిలయం పుస్తకాన్ని తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ కామారెడ్డి లో మేఘ విస్ఫోటనం సృష్టించిన వరద తాకిడిలో కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయ్యిందని వరద ఒకవైపు చుట్టుకుంటే ప్రజలు సర్వం కోల్పోయారని రైతుల పంటలన్నీ నష్టపోయాయని ఊహించని విధంగా ఈ విస్ఫోటనం జరిగినప్పటికీ కామారెడ్డి ప్రాంత ప్రజలకు తీరని శాపాన్ని మిగిలిచ్చిందని కామారెడ్డి లోని నాలాలు కబ్జాలకు గురి అయ్యాయని, అండర్ డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం నీటిని సరి అయిన రీతిలో పంపించే వ్యవస్థ లేకపోవడం చెరువులు వాగులు కబ్జాలకు గురికావడం కామారెడ్డికి తీరని నష్టాన్ని కలిగించిందని, ప్రజల బాధలను రైతుల బాధలను ఈ జలవిలయం పుస్తకంలో రికార్డ్ చేశామని, పర్యావరణ సమస్యల పట్ల జనం జాగృతం కావలసిన అవసరం ఉన్నదని ఈ పుస్తకంలో భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు కవితల రూపంలో సూచించామన్నారు. ఈ వరదల్లో నష్టపోయిన ప్రజలకు రైతులకు ఈ పుస్తకాన్ని అంకితం చేసామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి పలు తీర్మానాలను ప్రకటించిందన్నారు. 28 మంది కవులు రాసిన కవితలు వ్యాసాలు ఈ పుస్తకంలో ఉన్నాయని సమాజానికి ఎప్పుడూ బాధ కలిగిన తెరవే అండగా నిలుస్తుందని అన్నారు. కరోనా సమయంలో కరోనాపై కవితాస్త్రం పుస్తకాన్ని ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా సైరన్ పుస్తకాన్ని గతంలో తెచ్చామని, అదేవిధంగా కామారెడ్డి లో జలవిలయం సృష్టించిన బీభత్సం నష్టపోయిన ప్రజలకు అక్షరాలతో అండగా నిలిచామన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటి అధ్యక్షత వహించగా తెరవే ప్రధాన కార్యదర్శి మోహన్ రాజ్ ఎన్నిల ముచ్చట్లు సమన్వయకర్త గంగా ప్రసాద్ తెరవే జిల్లా ఉపాధ్యక్షులు మంద పీతాంబర్ , నాగభూషణం, రామచంద్రం, సంగ గౌడ్, తిరుపతిరావు, తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.









## సీనియర్ సిటిజన్లను సన్మానించిన క్రిస్టఫర్....





**ఆలేరు అక్టోబర్ 5. (అఖండభూమి న్యూస్):** సీనియర్ సిటిజన్ల ప్రత్యేక ఆదివారాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన విశ్రాంత ఉద్యోగులు డాక్టర్ క్రిస్టఫర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి సమకాలికులను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

## ఉపాధి పనుల్లో ఈ కె వై నమోదు కార్యక్రమం అల్లూరి జిల్లా



**అనంతగిరి అక్టోబర్ 5 ( అఖండ భూమి):** మండలంలో కోనాపురం పంచాయతీ లో గ్రామీణ ఉపాధి పనులు నిమిత్తం లబ్ధిదారులకు ఫీల్డ్ అసిస్టెంట్ కె కోటి, కె భగత్ రం ఇద్దరు కలిసి ప్రతి ఒక్కరికి ఈ కె వై ఫోటో తీయడం చేయడం జరిగింది, ఉపాధి హామీ పనుల్లో ఇక మీదట నుండి అవినీతికి తావు లేకుండా కూటమి ప్రభుత్వం మంచి కార్యక్రమం చేపడుతుందని ఫీల్డ్ అసిస్టెంట్లు కె కోటి కె భగత్రం కోనపురం పంచాయతీ ఉపాధి పనుల లబ్ధిదారులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ మేట్ కోర రామ్మూర్తి కిలో ప్రసాద్ జన్ని రాజు తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ క్యాంపులతో ప్రజలకు మేలు.



**ఆలమూరు, అక్టోబర్ 5( అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం మూలస్థాన అగ్రహారం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొన్నారు. ప్రజలకు వైద్య సలహాలు, సేవలు అందించే ఇలాంటి క్యాంపులు ఏర్పాట్లలో యువత ముందడుగు వేసి ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు నిర్వాహకులకు అభినందనలు తెలియజేసారు. వీరి వెంట బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి స్వామి, నియోజకవర్గ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు, ఆలమూరు మండల అధ్యక్షులు సుంకర శ్రీరాములు,తోరాటి ఆంజనేయులు, తెదేపా మండల అధ్యక్షులు ఈదల సత్తిబాబు, జనసేన నాయకులు సలాది జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక....







**ఆలేరు అక్టోబర్ 5. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ చెప్పారు. ఆదివారం నాడు పాలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ సమావేశానికి మండల కన్వీనర్ కందుల నర్సింగరావు అధ్యక్షత వహించారు. సమావేశానికి ఆయన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగతో కలిసి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ, జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగల పిలుపుమేరకు సంస్థ గత నిర్మాణంలో భాగంగా నూతన కమిటీలను ఎన్నుకుంటున్నారో చెప్పారు. ఆలేరు పట్టణ నూతన కన్వీనర్ గా పుల్లూరి రవికుమార్ మాదిగ, కో కన్వీనర్ లుగా బర్రె దయాకర్ మాదిగ, రామగుల్ల భాస్కర్ మాదిగ, గజ్జెల్లి నరసింహులు మాదిగలను నియమించి, నియామక పత్రాలను అందజేశానని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గం హక్కుల కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కందుల నర్సింగరావు మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు జాలపు సిద్ధారెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు వినోద్ మాదిగ, బిక్షపతి మాదిగ, తదితరులు పాల్గొన్నారు....

# నేడు కాంగ్రెస్ మండల విస్తృతస్థాయి సమావేశం



**మండల అధ్యక్షులు వెంకటేశ్వరరాజు వెల్లడి....**

**ఆలేరు అక్టోబర్ 5. (అఖండభూమి న్యూస్):** రానున్న స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ అక్టోబర్ 6న యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని గుండ్లగూడ గ్రామంలోని కేబిఆర్ ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజ్ వెంకటేశ్వరరాజు చెప్పారు. ఆదివారం నాడు ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి మాజీ ఎంపీటీసీ సభ్యులు, జడ్పిటిసి సభ్యులు, మాజీ ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నామినేటెడ్ పదవి బాధ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బెల్లంపల్లి మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**బెల్లంపల్లికి భగీరథ నీటిని వెంటనే విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలి**

**ప్రభుత్వాన్ని,సంబంధిత అధికారులను కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది**



**బెల్లంపల్లి అక్టోబర్ 05(అఖండ భూమి న్యూస్):** తలాపునే గోదావరి,ప్రాణహితల స్నానం పక్కన పెడితే తాగే నీళ్లు లేవు అన్నట్టుగా ఉంది బెల్లంపల్లి పరిస్థితి, కార్మికులతో పనులు చేయించుకొని వారి మీద పెత్తనం చేసి అవుట్సోర్సింగ్ కార్మికులే కదా ఏం చేస్తారు అని ప్రభుత్వం భావించినట్టు ఉంది.కార్మికులు సమ్మె చేస్తే కానీ అర్థం కాదేమో ప్రభుత్వానికి,దాదాపు ఆరు ఏడు నెలలుగా మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో వారు సమ్మె చేస్తుండగా బెల్లంపల్లి నియోజకవర్గంతో పాటు అడా ప్రాజెక్టు నుండి వచ్చేటువంటి నీటిని పూర్తిగా వారు నిలిపివేశారు.మిషన్ భగీరథ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించి వారి పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించి,వారిని విధుల్లోకి హాజరయ్యేలా చర్యలు తీసుకొని,నీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని కార్మిక సంఘాల జేఏసీ ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎండీ చాంద్ పాషా (ఐఎఫ్టీయూ)రాష్ట్ర కార్యదర్శి.అంబాల మహేందర్ ( ఎస్జీకెఎస్) రాష్ట్ర నాయకులు, గోగర్ల శంకర్ (టీయూసీఐ) రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రజలకు అధిక వర్షాలతో ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అధిక వర్షాలతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. కామారెడ్డి పట్టణంలో ఉదయం నుండి కురుస్తున్న వర్షాల కారణంగా పట్టణంలో గతంలో ముంపునకు గురైన %+=% కాలనీలలో ఆదివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజేందర్రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ మరియు రెవెన్యూ, పోలీసు సిబ్బందితో కలిసి పర్యటించి ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షం వలన జి ఆర్ కాలనీ బ్రిడ్జి వద్ద ప్రవహిస్తున్న నీటి ఉద్రితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గతంలో భారీ వర్షాల వలన కలిగిన ఇబ్బందులను, నష్టాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు అప్రమత్తంగా ఉండి కాలనీవాసులను అప్రమత్తం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా తక్షణ చర్యలను చేపట్టవలసిందిగా అధికారులను ఆదేశించినారు. జి ఆర్ కాలనీతో పాటు కామారెడ్డి పట్టణంలోని లోతట్టు ప్రాంతాలన్నింటిలో అధికారులు పర్యటిస్తూ అధిక వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# మహేష్ కుమార్ ను కలిసిన మంద కృష్ణ



**హైదరాబాద్ అక్టోబర్ 5.(అఖండభూమి న్యూస్):** టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ను ఆదివారం నాడు పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వివిధ సామాజిక అంశాలపై ఇరువురు కులంకుశంగా చర్చించారు. గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో చేయూత పెన్షన్లు పెంచి, పెన్షన్ దారులకు న్యాయం చేయాలని మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటాన్ని ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారం కోసం, తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు...

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలి....

### నాయకుల పరస్పర అంగీకారం....



**ఆలేరు అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ నరేష్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామంలోని శ్రీ శారద నరసింహారెడ్డి ఫంక్షన్ హాలులో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కలిసికట్టుగా పని చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీత శ్రీహరి, సైదాపురం శాంతమ్మ, రామచర్ల నర్సింగరావు, సీత సత్యనారాయణ, శ్రీశైలం, రమేష్, వెంకటేష్, గడ్డమీది నరేష్, సైదాపురం సురేష్, బోద నరేష్, వెంకటేష్, వెంకటేష్, సిరిగిరి సారయ్య, బుగ్గ నవీన్, సిరిగిరి స్వామి, ఉపేందర్, బోడ శ్రీకాంత్, అనిల్, వట్టెపు నరసింహులు, ప్రవీణ్, బోడ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు....

# బెల్లంపల్లి మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### బెల్లంపల్లికి భగీరథ నీటిని వెంటనే విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలి

### ప్రభుత్వాన్ని,సంబంధిత అధికారులను కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది



**బెల్లంపల్లి అక్టోబర్ 05(అఖండ భూమి న్యూస్):** తలాపునే గోదావరి,ప్రాణహితల స్నానం పక్కన పెడితే తాగే నీళ్లు లేవు అన్నట్టుగా ఉంది బెల్లంపల్లి పరిస్థితి, కార్మికులతో పనులు చేయించుకొని వారి మీద పెత్తనం చేసి అవుట్సోర్సింగ్ కార్మికులే కదా ఏం చేస్తారు అని ప్రభుత్వం భావించినట్టు ఉంది.కార్మికులు సమ్మె చేస్తే కానీ అర్థం కాదేమో ప్రభుత్వానికి,దాదాపు ఆరు ఏడు నెలలుగా మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో వారు సమ్మె చేస్తుండగా బెల్లంపల్లి నియోజకవర్గంతో పాటు అదా ప్రాజెక్టు నుండి వచ్చేటువంటి నీటిని పూర్తిగా వారు నిలిపివేశారు.మిషన్ భగీరథ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించి వారి పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించి,వారిని విధుల్లోకి హాజరయ్యేలా చర్యలు తీసుకొని,నీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని కార్మిక సంఘాల జేఏసీ ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎండీ చాంద్ పాషా (ఐ ఎఫ్ టీ యూ) రాష్ట్ర కార్యదర్శి.అంబాల మహేందర్ ( ఎస్ జీ కె ఎస్) రాష్ట్ర నాయకులు, గోగర్ల శంకర్ (టీ యూ సీ ఐ) రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# భక్తి గాంభీర్యంతో ముగిసిన రంపచోడవరం శరన్నవరాత్రులు

## గిరిజన కోలాటలతో కనకదుర్గమ్మ నిమజ్జనోత్సవం ఘనంగా





**రంపచోడవరం, అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం మండలం పరిధిలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఈసారి రంపచోడవరం పట్టణంలో ఆధ్యాత్మిక ఉత్సాహం నిండా ముగిశాయి. స్థానిక స్టేట్ బ్యాంక్ సమీపంలో ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయం మరియు సంత మార్కెట్ దేవిగుడిసెంటర్లోని శ్రీ కనకదుర్గామాత ఆలయంల నుండి భక్తి నినాదాలతో ఊరేగింపు ప్రారంభమైంది. రెండు ఆలయాల మూర్తులను ఘనమైన పల్లకీ యాత్రలో భక్తులు భుజస్కంధాలపై మోసుకొంటూ ఊరంతా పరిభ్రమించారు. నాదస్వర ధ్వనులు, భక్తజనాల "జై దుర్గామాత" నినాదాలు, పూలతో అలంకరించిన ఊరేగింపులు ు పట్టణాన్ని పండుగ వాతావరణంలో ముంచేశాయి. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు ఓనర్స్ అండ్ వర్కర్స్ మోటార్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆకర్షణగా కె. యర్రంపాలెం గ్రామ గిరిజన కోలాట బృందం సంప్రదాయ వేషధారణలో అద్భుత నృత్య ప్రదర్శనలు ఇవ్వడం భక్తులను మంత్రముగ్ధుల్ని చేసింది. ఆ గిరిజన కోలాటల లయలు, డప్పుల మ్రోగులు, నృత్య కదలికలు ఆ వేడుకలకు మరింత రంగు తెచ్చాయి. నిమజ్జనోత్సవం సందర్భంగా నది తీరాలు పూలతో, దీపాలతో, భక్తుల నినాదాలతో కళకళలాడాయి. మహిళలు కొబ్బరికాయలు, పండ్లు, పూలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ప్రార్థనలు చేశారు. ఈ భక్తి పర్వాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ రంపచోడవరం హెచ్డిపిపి కోఆర్డినేటర్ నల్లమిల్లి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ – భక్తి భావం, సాంప్రదాయం, గిరిజన సంస్కృతి ు ఈ మూడు కలిసిన అందమైన ఉత్సవం ఇది. ఇలాంటి సంప్రదాయాలను కొనసాగించడం మనందరి బాధ్యత," అన్నారు.

# గంగవరం గ్రామంలో రోడ్డు ప్రమాదం బైక్, ఆర్టీసీ బస్ ఢీకొని యువకుడు తీవ్రంగా గాయపాటు










**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, గంగవరం మండలం గ్రామ పరిధిలో దురదృష్టకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, స్థానికంగా నివసిస్తున్న ఎన్. రాంబాబు అనే వ్యక్తి తన మోటార్సైకిల్పై ప్రయాణిస్తుండగా, ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో రాంబాబు తీవ్ర గాయాలపాలయ్యాడు. అప్రమత్తమైన స్థానికులు వెంటనే గాయపడిన రాంబాబును సమీపంలోని గంగవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అందించి, అవసరమైతే మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రికి తరలించవచ్చని తెలిపారు. ప్రమాదం సంభవించిన వెంటనే పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణమా, లేక బైక్ వేగం అధికమా అన్న దానిపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదం గ్రామంలో ఒక కలకలం రేపగా, స్థానికులు రోడ్డు భద్రతా చర్యలు పెంచాలని అధికారులను కోరుతున్నారు.

# ప్రకృతి విపత్తు పై రాజకీయం చేయడం సిగ్గుచేటు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ప్రజలు ప్రకృతి వైపరీత్యంతో కాకావికాలం చెందుతే వారిని పరామర్శించడానికి మీకు నెలరోజుల తర్వాత తీరిందా, లేదా స్థానిక ఎన్నికల లబ్ది కోసమా ? బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పది సంవత్సరాల్లో వర్షాలు వడగళ్ల వాన వల్ల ఎన్నోసార్లు పంట నష్టం జరిగినా ఏ ఒక్కసారి కూడా రైతులను ఆదుకోలేదు, ఇక్కడి ప్రజలపై ప్రేమతో రాలేదు స్థానిక ఎన్నికల్లో పరువు కాపాడుకోవడానికి హరీష్ రావు పర్యటన అని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హరీష్ రావు పర్యటన పై అన్నారు. ఈ సందర్భంగా ఆయన తన నివాసంలో మాట్లాడుతూ కుటుంబ సమస్యలు నుండి తేరుకొని బాధితులను పరామర్శించడానికి నెల రోజులు పట్టిందనీ, ప్రజల నివాసాలు నీళ్లతో కొట్టుకు పోయి హహకారాలు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఎటుపోయారన్నారు. వర్షాల్లో ప్రమాదమని తెలిసి కూడా ముఖ్యమంత్రి హెలిపాడ్ లో ముంపు ప్రాంతాలు చూడడానికి వచ్చారన్నారు. వాతావరణం అనుకూలించక ప్రజలను పరామర్శించలేకపోయారనీ, తిరిగి రెండు రోజుల్లో వచ్చి నష్టపోయిన రైతులతో మాట్లాడి వారిని పరామర్శించి వారి కుటుంబాలకు తక్షణ సహాయం కింద 11 వేల రూపాయల చొప్పున చనిపోయిన వారి కుటుంబాలకు నాలుగు లక్షలు అందించారన్నారు. నాలుగు గంటలలో రోడ్లను మరమ్మతు చేసి రాకపోకలను పునరుద్ధరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రివ్యూ నిర్వహించి అధికారులను సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించడం జరిగిందన్నారు. వారు ఇచ్చిన నివేదికను కేంద్రానికి పంపించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం నుండి చేయాల్సిందంతా చేస్తున్నారు. కేంద్రం నుండి ఇప్పటివరకు ఏలాంటి సహాయం అందలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోయే రోజులు వచ్చాయి, వారి హయాంలో దోపిడి తప్ప రైతులకు, ప్రజలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. రుణమాఫీ చేయలేదు, రేషన్ కార్డులు ఇవ్వలేదు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదు, ఉద్యోగులకు జీతాలు సరిగా ఇవ్వలేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 65 వేల ఉద్యోగాలు ఇచ్చాం, పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తున్నాం అన్నారు. హౌసింగ్ కార్పొరేషన్ ఎత్తివేసి డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని పదేళ్లలో నియోజకవర్గానికి 100 బెడ్ రూమ్ లు ఇవ్వలేదన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లను అందిస్తుందనీ, తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రైతు భరోసా అందించాం, ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయలు రైతు రుణ మాఫీ చేసాం, పేదలకు సన్న బియ్యం, 200 యూనిట్లు ఉచిత కరెంటు 500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించి ప్రజాపాలన అందిస్తున్నాం అన్నారు. మీ ప్రభుత్వం డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో మహిళ సంఘాలను పటిష్టం చేయడం జరుగుతుందన్నారు.

# వైఎస్సార్ సీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగా జ్యోతుల చంటిబాబు నియామకం వైసీపీ శ్రేణుల్లో హర్షం వెల్లివిరిసింది



**గోకవరం, అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పార్టీ బలోపేతం దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పార్టీకి పునరుజ్జీవనం కల్పిస్తూ, బలమైన నేతృత్వ బృందాన్ని ఏర్పాటు చేయడంలో భాగంగా ఆయన ఇటీవల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాలతో పలు సమావేశాలు నిర్వహించారు. అదే క్రమంలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు వంటి అనుభవజ్ఞులైన నేతలతో కూడిన సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటనను పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసింది. ఆ జాబితాలో జగ్గంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుకి స్థానం లభించింది. పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆయనను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగా నియమించింది. ఈ నియామక వార్త జగ్గంపేట నియోజకవర్గంలో వెలువడగానే వైసీపీ శ్రేణుల్లో హర్షాతిరేకం నెలకొంది. ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. చంటిబాబుకు అభినందనలు తెలియజేస్తూ మోటార్ల ఊరేగింపులు, పూలమాలలతో ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు.

**పార్టీ శ్రేణులు మాట్లాడుతూ**

జ్యోతుల చంటిబాబు నాయకత్వం ప్రజలకు చేరువైనది. ఆయన పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమానికి వేలాదిగా ప్రజలు హాజరవుతారు. ఇది ఆయన ప్రజాదరణకు నిదర్శనం," అని అభిప్రాయపడ్డారు.

**అలాగే వారు పేర్కొన్నారు**

చంటిబాబు ఆర్థిక బలం, ఆలోచన బలం, ఉద్యమ స్ఫూర్తి కలిగిన యువ నాయకుడు. ఆయన నాయకత్వంలో జగ్గంపేట నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడుతుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందనే నమ్మకం మాకు ఉంది," అని అన్నారు. చంటిబాబు నియామకం ద్వారా పార్టీ రాష్ట్ర స్థాయిలో అనుభవజ్ఞుల పాలుపంచుకునే బృందం మరింత పటిష్టమవుతుందనే అభిప్రాయం వైసీపీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# గోదావరి ఆవేదన పోలవరం పేరుతో ప్రకృతి ప్రేమికులైన ఆదివాసులపై జరుగుతున్న అఘాయిత్యాలు ఆగకపోతే ఉగ్రరూపం తప్పదన్న గోదావరి






**రంపచోడవరం, అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం పాలమురికి పాలకులు, లాభాలకోసం దోపిడీ చేసేవారు, నిబంధనలు తుంగలో తొక్కే అధికారులు వీరి చేతుల్లో నలిగిపోతున్న ప్రకృతి ప్రేమికులైన ఆదివాసుల బాధలను ప్రతిధ్వనిస్తూ గోదావరి తనే తన గళం విప్పింది. ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను గోదావరి తీరంలో ఆదివాసుల సమస్యలపై శాంతి చర్చలకు ప్రయత్నించగా, ఈ సందర్భంలో "గోదావరి" ఆవేదనతో మాట్లాడుతూ ఇలా పేర్కొన్నట్లు ఆయన తెలియజేశారు నా దారిన నేను సాగుతున్న నదిని పోలవరం ప్రాజెక్టు పేరుతో అడ్డుకున్నారు. అది చాలక ప్రకృతి ఒడిలో జీవిస్తున్న ఆదివాసులను నీటిలో ముంచి నన్నే నేరస్తురాలిని చేస్తున్నారు. నన్ను కబ్జా చేసుకుని, నా పరివాహక ప్రాంతాల్లోని ఆదివాసి భూములను నాన్ ట్రైబల్స్ పేర్లపై అక్రమంగా సొంతం చేసుకొని కోట్ల రూపాయల పరిహారాలు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు కూడా వారికే కొమ్ముకాస్తూ, భూకబ్జాలకు రక్షణ కల్పిస్తూ ఆర్డర్లు ఇస్తున్నారు. ప్రజాప్రతినిధులు కూడా ఈ దోపిడీ బాటలోనే నడుస్తున్నారు. నా తీరాల్లో హాయిగా సంచరిస్తూ ప్రకృతితో మమేకమై ఉన్న ఆదివాసులు నేడు నిర్వాసితులయ్యారు" అని గోదావరి ఆవేదన వ్యక్తం చేసిందని కుంజ శ్రీను తెలిపారు.

**గోదావరి మరోసారి తన కోపాన్ని దాచుకోలేక ఇలా హెచ్చరించింది**

నాన్ ట్రైబల్స్ భూకబ్జాలను వెంటనే ఆపాలి. 1/70 చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలి. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పేరుతో ఆదివాసి భూములు కబ్జా చేసి కోట్ల రూపాయలు పొందిన వారిపై ప్రభుత్వం రికవరీ చర్యలు తీసుకోవాలి. నా దారికి అడ్డుగా కట్టిన పోలవరం ప్రాజెక్టుని తొలగించాలి. లేకపోతే ఒక్క వరదతోనే దాన్ని నేనే కూల్చేస్తాను" అని ఆమె స్పష్టంగా హెచ్చరించిందని కుంజ శ్రీను వివరించారు. గోదావరి తీరప్రాంతంలో ప్రకృతితో మమేకమై జీవించే ఆదివాసులు పునరావాసం పేరుతో సుదూర ప్రాంతాలకు తరలించబడిన దుస్థితిని వివరించేటప్పుడు గోదావరి బాధతో ఇలా అన్నట్లు కుంజ శ్రీను తెలిపారు ఇప్పటి వరకు నేను పాపికొండల మధ్య ఆదివాసులతో కలసి మమేకమై సంచరిస్తూ వచ్చాను. ఇప్పుడు అక్కడ నా ప్రకృతి ప్రేమికులు కనిపించడం లేదు. నా ఒడిలో ఉన్న వారిని దూరం చేశారు. ఇది నాకు చాలా బాధగా ఉంది. అయినా వారి హక్కుల కోసం మీరు అందరూ ఉద్యమించాలి" అని ఆమె పిలుపునిచ్చింది.

**చివరగా గోదావరి తన తీర్మానాన్ని స్పష్టంగా తెలియజేస్తూ**

ప్రకృతి ప్రేమికులైన ఆదివాసులకు తిరిగి అటవీ ప్రాంతాల్లోనే సత్ఫలితమిచ్చే పునరావాసం కల్పించాలి. నా పాపాలను కడిగే శక్తి నాలో ఉంది. ఆదివాసులపై జరుగుతున్న అఘాయిత్యాలు ఆగకపోతే నా ఉగ్రరూపం తప్పదని గుర్తుంచుకోండి" అని తీవ్రంగా హెచ్చరించింది.

## మాకు బ్రిడ్జి కట్టండి మహాప్రభూ ప్రాణాల అంచున నడిచే ఆదివాసీ గ్రామాల ఆర్తనాదం!"



**రంపచోడవరం, అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎన్ని హామీలు ఇచ్చినా%ॐ% రంపచోడవరం నియోజకవర్గంలోని ఆదివాసీ ప్రజల జీవన విధానం మాత్రం మారలేదు. ప్రభుత్వాలు మారినా, బాధలు మాత్రం యథాతథంగా మిగిలిపోయాయి. దేవీపట్నం మండలం పరిధిలోని ఎస్.రామన్నపాల్లెం గ్రామపంచాయతీ కింద ఉన్న వెలకపెల్లి మరియు గుప్పేనపల్లి గ్రామాల మధ్య ముసురుమిల్లి ప్రాజెక్టు కాలువ ప్రవహిస్తుంది. ఈ కాలువను దాటడానికి అక్కడి ప్రజలు ప్రతిరోజు ప్రాణాలను పణంగా పెట్టి తీగలు పట్టుకొని ఆ నీటి ప్రవాహాన్ని దాటుతున్నారు. వర్షాకాలంలో ఈ కాలువ ఉప్పొంగిపోతే పాఠశాలలు, వైద్య సేవలు, మార్కెట్లు ు అన్నీ అటు పక్క ప్రపంచాల్లా మారిపోతాయి.

**గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ చెబుతున్నారు**

మాకు ప్రభుత్వాలు ఉన్నాయా లేదా? మా సమస్యలు ఎవరికి కనబడవు? ప్రతి రోజు పిల్లలతో, వృద్ధులతో ఆ నీటిని దాటడం మాకు శాపం అయిపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం మనసు మార్చుకొని ఒక బ్రిడ్జి నిర్మిస్తే, మాకు జీవితం వస్తుంది" అని కన్నీటి స్వరంతో పేర్కొన్నారు. గత పదేళ్లుగా ఎన్నో సార్లు స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తులు చేసినా స్పందన రాలేదని గ్రామస్థులు వాపోయారు. ఇంతవరకు ఈ గ్రామాల ప్రజలు ఇంకా "తీగల వంతెన"కే ఆధారపడుతూ జీవన యాత్ర సాగిస్తున్నారు. ఈ దుస్థితి చూసి ఎవరికైనా ఒక ప్రశ్న తప్పక వస్తుంది ఈ దేశంలో మేము కూడా పౌరులమే కదా! అయితే మాకు కనీస వంతెన సౌకర్యం కూడా ఎందుకు దక్కడం లేదు?" ప్రభుత్వం తక్షణమే స్పందించి వెలకపెల్లి%-%గుప్పేనపల్లి మధ్య శాశ్వత వంతెన నిర్మించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

# ఉప్పర్లపల్లి లో వ్యక్తి ఆత్మహత్య



**తుగ్గలి అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామానికి చెందిన వై జస్వంత్ వయసు: 25 సంవత్సరాలు, తండ్రి పేరు చంద్రశేఖర్ (లేట్) ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉప్పర్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. తనకున్న మానసిక అనారోగ్యం కారణంగా అతను అనేకమంది వైద్యులను సంప్రదించిన తన మానసిక స్థితి తగ్గకపోవడంతో మనస్థాపానికి గురై తన పొలంలో పురుగులు మందు త్రాగాడు గమనించిన బంధువులు జస్వంత్ ను గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. జొన్నగిరి పోలీసు లు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టారు.

## ఈనెల 7న మహర్షి వాల్మీకి జయంతి వాడవాడలా నిర్వహించాలి

### రాష్ట్ర ఆదివాసి హక్కుల వేదిక అధ్యక్షుడు బొండ "వరప్రసాదరావు"



**కొయ్యూరు అల్లూరు జిల్లా అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 7న గురు పౌర్ణమి రోజు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వాడవాడలా అత్యంత వైభవంగా ప్రతి ఒక్క ఆదివాసి నిర్వహించాలని రాష్ట్ర ఆదివాసి హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బోండా వరప్రసాదరావు పిలుపునిచ్చారు. ఆదివాసి ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం అయిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మహర్షి వారసులు ఐక్యంగా ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అన్ని మండలాల్లో అన్ని గ్రామాల్లో ను వాడవాడలా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహిస్తేనే ఆయనకు ఘనమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# దండకారణ్యంలో కార్పొరేట్ యుద్ధం

'మావోయిస్టులపై అంతిమ యుద్ధం' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను చేపట్టింది. అడవంతా పోలీసు క్యాంపులతో నింపేసింది. వేలాది పారామిలటరీ బలగాలు, గ్రేహౌండ్స్ దళాలతో దండకారణ్యాన్ని కొన్ని రోజులుగా జల్లెడ పడుతున్నది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆయుధాలతో అడవి అణువణువునూ శోధిస్తున్నది. ఆదివాసీ గూడేలను తగలబెడుతున్నది. నిర్దాక్షిణ్యంగా ఎన్‌కౌంటర్ పేరిట పచ్చని అడవిలో నెత్తురుటేర్లను పారిస్తున్నది. మావోయిస్టులను.. అమాయక ఆదివాసీ తెగలను ఊచకోత కోస్తున్నది. మారణహోమాన్ని సృష్టిస్తున్నది. మానవహక్కుల హననానికి పాల్పడుతున్నది. హింసతో, అణచివేతతో అడవిలో కల్లోలం రేపుతున్న తేడాది జనవరిలో ప్రారంభమైన ఆపరేషన్ కగార్‌లో అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 500 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారంటే ఎంతటి భీతావహ పరిస్థితి నెలకొన్నదో అర్థం చేసుకోవచ్చు. మానవ హక్కుల ఉల్లంఘన ఏ తీరుగా సాగుతున్నదో ఒక అంచనాకు రావచ్చు. మరోవైపు దండకారణ్యంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని, ఆదివాసులపై జరుగుతున్న దాడిని నిలిపివేయాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ పౌరసమాజం నుంచి అంతే స్థాయిలో డిమాండ్ పెల్లుబుకుతున్నది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రజతోత్సవ సభలో లక్షలాది జనం సాక్షిగా వేదికపై నుంచి పిలుపునివ్వడంతో రాజకీయవర్గాల్లోనూ ఒక కదలిక ప్రారంభమైంది. కానీ, కేంద్రం మాత్రం మావోయిస్టు నిర్మూలనే కాదు, అడవిలో మానవ మాత్రుడు ఉండకూడదనే ధ్యేయంతోనే ముందుకు సాగుతున్నట్టుగా స్పష్టంగా తెలిసిపోతున్నది. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతున్నది. మరింతకీ ఈ మావోయిస్టులు ఎవరు? ఎక్కడినుంచి వచ్చారు? అడవుల్లో ఎందుకు మగ్గుతున్నారు? ఆయుధాలు ఎందుకు చేపట్టారు? ఆదివాసులతో వారికి అనుబంధమెక్కడది? వారికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకున్న వైరమేమిటి? స్వజాతి జనులపై ఎందుకోసం.. ఎవరికోసం ఈ హింస? ఎవరి వికాసానికీ రక్తపాతం? ఆపరేషన్ కగార్ ఆంతర్యమేంటి? ఎవరికి లాభం? మరెవరికి నష్టం? అనే మౌలిక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వాటికి జవాబులు కూడా సుస్పష్టం. మావోయిస్టులు దిగంతాల నుంచి ఊడిపడలేదు. శత్రుదేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులు కాదు. ఈ భారతావని బిడ్డలే. మన సోదరీ సోదరులే. ప్రభుత్వాలకు, వాళ్లకు, మనకు మధ్య ఉన్నది కేవలం సిద్ధాంత వైరుధ్యమే. అది శాంతిభద్రతల సమస్య కాదు. ఒక రాజకీయ ఉద్యమం. దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ వివక్షే దానికి కారణం. సూటిగా చెప్పాలంటే భారత రాజ్యాంగంలోని ఆదేశిక స్రూతాల అమలు కోసం ఒక వర్గం తరాలుగా సాగిస్తున్న సాయుధ పోరాటం. బిర్సా ముండా, కుమ్రంభీమ్‌ల ఆశయాల ప్రతిరూపమే నూతన ప్రజాస్వామిక విప్లవం. మరెందుకు మావోయిస్టులపై ఈ ప్రభుత్వాల యుద్ధం అంటారా? దండకారణ్యం గర్భంలో దాగిన లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపద కోసం. దశాబ్దాల కిందటనే మైనింగ్ మొదలైనా అదింకా దండకారణ్యమంతటికీ విస్తరించలేదు. అందుకు ప్రధాన కారణం దండకారణ్యాన్ని పొదివి పట్టుకున్న ఆదివాసీలు. ఆ అడవిబిడ్డలకు ఆలంబనగా నిలుస్తున్న మావోయిస్టులు.

# పోలంరాజు మఠంపై పిడుగు





**పుల్లల చెరువు అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండలంలోని ముటుకుల గ్రామంలో బస్టాండ్ సెంటర్లో నెలకొన్న పోలంరాజు మఠం గోపురం ఆదివారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి గోపురం తూర్పు భాగాన పిడుగు పడి వైభాగం గోపురం ,రాళ్లు కింద పడిపోయాయి, ముటుకుల.గ్రామానికి చెందిన గోనిపల్లి పోలం రాజు ని దైవ సంబోదులుగా భావించేవారు, ఆయన ఇక్కడ జీవ సమాధి కావటంతో పోలంరాజు మఠముగా వందల సంవత్సరాల పైగా పేరుగాంచింది 60 సంవత్సరాల క్రితం గోపురాన్ని నిర్మించాలని కార్యనిర్వాకులు తెలిపారు ,

# గ్రామస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభించిన నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మాధవ నగరం గ్రామంలో అక్టోబర్ 7వ తేదీ న మంగళవారం శ్రీశ్రీశ్రీ నల్లగొండ అమ్మవారి పండగ సందర్భంగా పోలీసులు సూచనల మేరకు మాధవనగరం గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో సచివాలయం ఎంప్లాయ్ దమ్ము సతీష్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ను ఆదివారం నాతవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై తారకేశ్వరరావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గాల లో కాకుండా క్రీడల పట్ల వెళ్లడం వల్ల మంచి భవిష్యత్తుకు వెళ్ళవచ్చని ఆయన అన్నారు అంతేకాకుండా డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమానికి వెచ్చించిన ఖర్చులో కొంత మొత్తాన్ని మినహాయించి మాధవనగరం హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ వారి 10వ తరగతి పరీక్షలకు ఉపయోగపడే ఆల్ ఇన్ వన్ మెటీరియల్స్ పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఈ సామాజిక సేవ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ కమిటీ పెద్దలకు పోలీస్ అధికారులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు అలాగే రాబోయే పండగల సందర్భంలో ఇతర గ్రామాల పెద్దలు కూడా తమ గ్రామ అభివృద్ధి మరియు పిల్లల భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని మాధవ్ నగరం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కూనిశెట్టి జోగిరాజు శివలంక మల్లేశ్వరరావు ఎక్స్ ఎం పి టి సిద్ధా బత్తుల రమణ గంటా శ్రీనివాసరావు కసింకోట గోవింద్ గుడివాడ కృష్ణ కూనిశెట్టి దివాణం సూరిశెట్టి రమణ నాగసూరి గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# చెరుపాలెం గ్రామ ప్రజల ఆత్మగౌరవ గళం 100% ఉద్యోగ నియామకాల సాధన కోసం చలో ఐటిడిఎకు పిలుపు!

**రంపచోడవరం, అక్టోబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం గెద్దాడ పంచాయతీ పరిధిలోని చెరుపాలెం గ్రామ ప్రజలు తమ హక్కుల సాధన కోసం ఒకే వేదికపైకి వచ్చారు. "ఆదివాసి హక్కులు%-%ఉద్యోగాల సాధన కమిటీ, రంపచోడవరం డివిజన్" ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, యువత సమిష్టిగా "చలో ఐటిడిఎ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ఈ సందర్భంగా కమిటీ గౌరవాధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి మాట్లాడుతూ ం**

చెరుపాలెం గ్రామ యువత, పెద్దలు రాజకీయాలకు అతీతంగా హక్కుల కోసం ముందుకు రావడం శ్లాఘనీయం. 100% ఉద్యోగ నియామకాల చట్టం సాధన కోసం మన అందరం ఐక్యంగా కదలాలి. ఈ ఉద్యమం ఒక గ్రామం కోసం కాదు ం ప్రతి ఆదివాసి కుటుంబ గౌరవం కోసం," అన్నారు. మండల గౌరవాధ్యక్షులు సాధల విద్యాసాగర్ రెడ్డి కూడా ప్రజల ఐక్యతను కొనియాడుతూ, "ప్రతి గ్రామం ఇలాగే చైతన్యంతో ముందుకు వస్తే, మన హక్కులు మన చేతుల్లోకి రావడం దూరం కాదు" అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు అన్నిక అప్పారావు, తుంబుడు వెంకటరెడ్డి, పూల గంగిరెడ్డి, తుంబుడు చిరంజీవి రెడ్డి, అన్నిక చిన్నరావు తదితరులు పాల్గొని కార్యక్రమానికి పూర్తి మద్దతు తెలిపారు. చెరుపాలెం గ్రామంలో ఏర్పడిన ఈ చైతన్య జ్వాల, రాబోయే "చలో ఐటిడిఎ" ఉద్యమానికి ఉత్సాహాన్నిచ్చే శక్తిగా మారింది.

# ఓ రామా....


# నీ పక్కలోనే ఇంత నీచమా...

**రామాలయానికి ప్రక్కనే మరుగుదొడ్డి.**

**మరుగుదొడ్డిని తొలగించి రోగాల బారి నుండి కాపాడాలని గ్రామ ప్రజలు..**

**పట్టించుకోని అధికారులు, పాలకులు..**



**వెల్దుర్తి అక్టోబర్ 5 (అఖండ భూమి న్యూస్) :** మండల పరిధిలోని లక్ష్మీ నగరం మజర ఎల్ కొట్టాల గ్రామం నందు రామాలయానికి ప్రక్కన మరుగుదొడ్డి ఉంది. ఈ మరుగుదొడ్డి ఆలయానికి ప్రక్కనని ఉండడంతో గ్రామాన్ని సందర్శించిన ప్రతి ఒక్కరు ముక్కున వేలేసుకుంటున్నారు. గ్రామంలో ఎంతో పవిత్రంగా చూడాల్సిన ఆలయం ప్రక్కన మరుగుదొడ్డి ఏర్పాటు చేయడం గ్రామ ప్రజలకు అనిష్ట అని తెలిసిన దరిద్రంలో కొట్టుమిట్టాడుతున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ దృష్టికి తీసుకువచ్చిన ఫలితం శూన్యం. అదేవిధంగా గ్రామానికి చెందిన కార్యదర్శి ఈ మరుగుదొడ్డిని తీసివేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైతే వైసీపీ ప్రభుత్వంలో లక్ష్మీ నగరం పంచాయతీ అధినేత వైసిపి లీడర్ ఆలయం ప్రక్కన ఉన్నటువంటి మరుగుదొడ్డిని తీసివేయడానికి ససేమిరా అన్నట్లు సమాచారం. అయితే గ్రామంలో రామాలయానికి ప్రక్కనేనే ఉన్నటువంటి మరుగుదొడ్డిని తీసి ఊరు బయట నిర్మించేందుకు నిరాకరించడంతో ఆ మరుగుదొడ్డి అలాగే ఉండిపోయినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. ప్రభుత్వాలు మారిన మా గ్రామం యొక్క తలరాతలు మార్చే వారే లేరా అనే సందర్భంలో టిడిపి ప్రభుత్వం వచ్చింది. దీంతో అధికారులు టిడిపి నాయకులు ప్రత్యేకమైన చొరవలు తీసుకుని రామాలయం ప్రక్కన ఉన్నటువంటి మరుగుదొడ్డిని తీసివేసేందుకు ముందుకు రావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. హిందూ సాంప్రదాయపద్ధంగా పూజలు చేసుకునేందుకు గ్రామ ప్రజలు గుడి దగ్గరకు వస్తే ఆ ఆలయం దగ్గర మాత్రం నీ జాతి నీచమైన దుర్వాసనలు వస్తున్నట్లు భక్తులు తెలుపుతున్నారు. ఏది ఏమైనా గ్రామంలో మరుగుదొడ్డిని తొలగించి గ్రామ ప్రజల ఆరోగ్యాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుల పైన పాలకుల పైన ఉందని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.

# డీలిమిటేషన్‌పై గొంతెత్తాలి



సంఖ్యాబలంతో లోక్‌సభ, రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు-2025ను ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదింపజేసుకున్నది. జేడీయూ, టీడీపీ వంటి మిత్రపక్షాల సహకారం బీజేపీకి తోడైంది. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. అయితే వక్ఫ్ బిల్లు విషయంలో దూకుడుగా వెళ్లిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ.. డీలిమిటేషన్ విషయంలోనూ అలాగే వ్యవహరించే అవకాశమున్నది. ఎన్డీఏ, ఇండియా కూటములతో సంబంధం లేకుండా దక్షిణాది రాష్ట్రాలు కలిసికట్టుగా పోరాడకపోతే.. దక్షిణాది రాష్ట్రాలకు, ఇక్కడి ప్రజలకు తీరని నష్టం జరిగే ప్రమాదముంది. జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన జరిగితే లోక్‌సభ స్థానాల సంఖ్య భారీగా పెరుగుతుంది. అదే జరిగితే ఉత్తరాది రాష్ట్రాలు భారీగా లబ్ధి పొందుతాయి. అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గి, భవిష్యత్తులో దక్షిణాది గళానికి విలువ లేకుండాపోతుంది. 1951-52లో దేశ జనాభా 36 కోట్లు కాగా, అప్పుడు లోక్‌సభ సీట్లు 489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశ జనాభా 54 కోట్లు. అప్పుడు సీట్ల సంఖ్యను 545కు పెంచారు. 1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. తాము జనాభాను నియంత్రిస్తే లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గే ప్రమాదముందని అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. దీంతో 1976లో లోక్‌సభ సీట్ల సంఖ్యకు మరో 25 ఏండ్లపాటు 1971 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని 42వ రాజ్యాంగ సవరణ చేశారు. 2001లో నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నా.. అప్పటి ప్రధాని వాజపేయి 84వ రాజ్యాంగ సవరణ చేశారు. లోక్‌సభ సీట్ల సంఖ్య పెంపు అంశాన్ని 2026కి వాయిదా వేశారు. దీంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ 2026లో ఎలాగైనా నియోజకవర్గాలను పునర్విభజించాలని భావిస్తున్నది. జనగణనను పూర్తి చేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా? లేదా 2011 డేటాను పరిగణనలోకి తీసుకొని పునర్విభజన చేస్తారా? అనేది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉన్నది. ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం 80 లోక్‌సభ స్థానాలున్నాయి. పునర్విభజనతో ఆ రాష్ట్రంలో సీట్ల సంఖ్య 120కి చేరుకునే అవకాశం ఉంది. రాజస్థాన్, బీహార్, మధ్యప్రదేశ్ సహా ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగే ఆస్కారం ఉంది. 1952లో పార్లమెంట్ స్థానాల సంఖ్య 489 ఉన్నప్పుడు, అందులో దక్షిణాది వాటా 25.35 శాతం. 1967లో సీట్ల సంఖ్య 522కి కాగా, దక్షిణాది వాటా 24.13 శాతానికి పడిపోయింది. 1977లో సీట్ల సంఖ్య 545కు చేరగా, దక్షిణాది సీట్ల వాటా 23.85 శాతానికి పడిపోయింది. అయితే, ప్రస్తుతం డీలిమిటేషన్‌తో తెలంగాణలో లోక్‌సభ సీట్ల సంఖ్య 17 నుంచి 20కి మాత్రమే పెరుగుతాయి. ఏపీలో 25 నుంచి 28కి, తమిళనాడులో 39 నుంచి 41కి సీట్లు పెరిగే ఆస్కారం ఉంది. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదిలోని నాలుగైదు రాష్ట్రాల్లో సత్తా చాటే పార్టీ సులభంగా కేంద్రంలో అధికార పీఠాన్ని కైవసం చేసుకుంటుంది. దీంతో దక్షిణాది రాష్ట్రాలు తమ హక్కులను కోల్పోయే ప్రమాదముంది. ఇప్పటికే జాతీయ భాష అంటూ హిందీని రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. నిధుల విషయంలోనూ మొదటి నుంచీ అన్యాయం జరుగుతున్నది. ఈ తరుణంలో పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గితే దక్షిణాదిని కేంద్రం అస్సలు పట్టించుకోదు. డీలిమిటేషన్ వల్ల మనకు జరిగే అన్యాయంపై దక్షిణాదికి చెందిన మెజారిటీ రాజకీయ పార్టీలు ఏకమై జేఏసీగా ఏర్పడి పోరాటానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే తమిళనాడులో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, పినరయి విజయన్, భగవంత్ మాన్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇందులో పాల్గొన్నారు. పలు తీర్మానాలను ఆమోదించి కేంద్రం ముందుంచారు. డీలిమిటేషన్‌ను మరో 25 ఏండ్లు వాయిదా వేయాలన్నది ఇందులో ముఖ్యమైనది. జేఏసీ రెండో సమావేశాన్ని తెలంగాణలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపిన టీడీపీ, జనసేనతోపాటు వైఎస్ఆర్‌సీపీ సైతం ఈ దక్షిణాది రాజకీయ పార్టీల జేఏసీలో యాక్టివ్‌గా కనిపించడం లేదు. సీట్ల వాటాలో దక్షిణాదికి నష్టం జరిగితే అందులో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంటుందని ఆ రాష్ట్రంలోని రాజకీయ పార్టీల నాయకులు గుర్తించాలి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు దక్షిణాదికి అన్యాయం చేసే డీలిమిటేషన్‌పై పోరాడాలి. లేకపోతే ప్రజల ముందు ముద్దాయిలుగా నిలబడాల్సి ఉంటుంది.

# అధ్యక్షుడి ఎంపిక అంతర్మథనం




బీజేపీ అధ్యక్షుడి ఎంపికలో గతంలో ఆరెస్సెస్‌దే పెత్తనం సాగేది. అయితే, ఇదంతా 2014కు ముందు ముచ్చట. 2014, 2019 ఎన్నికల్లో మిత్రపక్షాల మద్దతు అవసరం లేకుండా బీజేపీని మోదీ సోలోగా ఎప్పుడైతే అధికారంలోకి తీసుకువచ్చారో అప్పట్నుంచి పరిస్థితి మారిపోయింది. కానీ, 2024లో సీన్ మళ్లీ రివర్స్ అయ్యింది. ఈ ఎన్నికల్లో బీజేపీకి మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో పార్టీ అధ్యక్షుడి ఎంపికలో మోదీ ప్రభావం నామమాత్రంగా మారడంతో.. తమ ఉనికిని చాటుకోవడానికి ఆరెస్సెస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. మరోవైపు తమకు నచ్చిన వ్యక్తిని అధ్యక్షుడిగా ప్రకటించాలని మోదీ-షా వర్గం పట్టుబడుతున్నది. వెరసి సంఘ్‌పరివార్ నేతలు, బీజేపీ నాయకుల మధ్య నెలకొన్న ఈ వివాదం కారణంగా బీజేపీ అధ్యక్షుడి ఎంపికలో తీవ్రమైన జాప్యం నెలకొన్నట్టు అర్థమవుతున్నది. బీజేపీ తర్వాతి అధ్యక్షుడు ఎవరన్న దానిపై ప్రస్తుతం సర్వత్రా చర్చ జరుగుతున్నది. ఆరెస్సెస్, బీజేపీ నాయకుల మధ్య కుదిరే ఏకాభిప్రాయంపై ఆధారపడే కమలం అధ్యక్షుడి ఎంపిక జరుగుతుందనేది గత అనుభవాలను బట్టి అర్థమవుతున్నది. అయితే, ఈసారి అందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తున్నది. మార్చి 30న నాగ్‌పూర్‌లోని ఆరెస్సెస్ కేంద్ర కార్యాలయంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఆరెస్సెస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ మెమోరియల్‌ను ఆయన సందర్శించారు. అదే సమయంలో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్‌తో మోదీ భేటీ అయ్యారు. దీంతో అధ్యక్షుడి ఎంపిక విషయంలో ఆరెస్సెస్-బీజేపీ మధ్య నెలకొన్న పొరపొచ్చాలకు ముగింపు పలకడంతో పాటు కొత్త అధ్యక్షుడి ఎంపిక త్వరలోనే జరుగుతుందని అందరూ భావించారు. అయితే, అలా జరగలేదు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్-భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో అధ్యక్షుడి ఎంపికకు మరింత సమయం పట్టేలా కనిపిస్తున్నది. 2020లో బీజేపీ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన జగత్ ప్రకాశ్ నడ్డా ఇప్పటికీ ఆ పదవిలో కొనసాగుతున్నారు. బీజేపీలో సాధారణంగా 'వన్ మ్యాన్, వన్ పోస్ట్' అనే నిబంధన ఉంటుంది. అయితే, ఈ సూత్రానికి అతీతంగా నడ్డా అధ్యక్ష పదవితో పాటు ఆరోగ్య మంత్రిగా, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా పలు పదవులను చేపట్టడం గమనార్హం. నిర్ణీత సమయంలో అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియను చేపట్టడం ఆ పార్టీలో ఓ ఆనవాయితీగా, నియమంగా ఉండేది. అయితే, ఈసారి అది గాడి తప్పినట్టు తెలుస్తున్నది. గత చరిత్రను చూసుకుంటే, ఆరెస్సెస్ ఎంపిక చేసిన వ్యక్తినే బీజేపీ అధ్యక్షుడిగా నియమించడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే, గడిచిన పదేండ్లలో చూడని విధంగా నిరుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో అధ్యక్షుడి ఎంపికలో తన ఉనికిని చాటుకోవడానికి, బీజేపీ నియంత్రణను తగ్గించడానికి ఆరెస్సెస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మరుసటి ఏడాది దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడుతో పాటు పశ్చిమబెంగాల్‌లో, ఆ తర్వాతి ఏడాది సంఘ్ పరివార్‌కు అడ్డాలుగా పిలిచే యూపీ, గుజరాత్ అసెంబ్లీలకూ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో పార్టీ క్యాడర్‌పై పట్టున్న విశ్వాసపాత్రుడిని అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని ఆరెస్సెస్ భావిస్తున్నది. ఈ క్రమంలోనే 2024 ఆగస్టులో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నివాసంలో అత్యున్నత స్థాయి భేటీ జరిగింది. ఈ సమావేశంలో జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ అగ్రనేత దత్తాత్రేయ హొసబాలే, ఆరెస్సెస్ సంయుక్త కార్యదర్శి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. సంస్థాగత నైపుణ్యాలు కలిగిన వ్యక్తిని అధ్యక్షుడిగా నియమించాలని ఆరెస్సెస్ ప్రయత్నిస్తుండగా, మోదీ-షా ద్వయం మెప్పు పొందిన వ్యక్తిని అధ్యక్షుడిగా నియమించాలని బీజేపీ పరివారం పట్టుబడుతున్నది. గడిచిన పదేండ్లలో బీజేపీ అధ్యక్షుడు పార్టీకి సంబంధించిన వ్యక్తిగా కంటే మోదీ ప్రభుత్వానికి సంబంధించిన వ్యక్తిగా ఎక్కువగా పని చేసినట్టు ఆరెస్సెస్ భావిస్తున్నది. అయితే, ఇప్పుడు ఎంపిక చేసే వ్యక్తి ప్రభుత్వం నీడలో కాకుండా స్వతంత్రంగా పనిచేయాలని సంఘ్ పరివార్ కోరుకుంటున్నది. అడ్మినిస్ట్రేటివ్, ఆర్గనైజేషనల్ స్కిల్స్ కలిగిన సంఘ్ నేత శివరాజ్‌సింగ్ చౌహాన్ లేదా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ లేదా బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి సంజయ్ జోషీని బీజేపీ తర్వాతి అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని ఆరెస్సెస్ భావిస్తున్నది. అయితే, దీనికి భిన్నంగా.. కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్ లేదా భూపేంద్ర యాదవ్ లేదా ధర్మేంద్ర ప్రధాన్‌ను అధ్యక్ష పీఠంపై కూర్చోబెట్టాలని బీజేపీ నాయకత్వం తలపోస్తున్నది. ఒకవేళ, దక్షిణాదికి అవకాశం ఇవ్వాలనుకుంటే.. తెలంగాణ నుంచి ఎవరో ఒకరికి లేదా మహిళకు అవకాశం కల్పించాలనుకుంటే ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరికి పట్టం కట్టాలని బీజేపీ భావిస్తున్నది. కాగా యూపీ, గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాలకు బీజేపీ అధ్యక్షులను నియమించాల్సి ఉన్నది. ఈ క్రమంలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపికపై ఆరెస్సెస్, బీజేపీ మధ్య చర్చలు త్వరలోనే కొలిక్కివచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది.

# బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్‌న్యూస్ ఈ రెండు ప్లాన్స్ వ్యాలిడిటీ పెంపు




భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు.. బిఎస్ఎన్ఎల్ తన రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచాలని నిర్ణయించింది. మదర్స్ డే సందర్భంగా ప్రభుత్వ టెలికాం కంపెనీ రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును 29 రోజులు పెంచింది. దీనితో పాటు, వినియోగదారులకు రూ.120 వరకు చౌకగా మూడు రీఛార్జ్ ప్లాన్లను అందిస్తున్నారు. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. మే 7వ తేదీ అంటే ఈరోజు నుండి మే 14వ తేదీ వరకు వెబ్‌సైట్ లేదా సెల్ఫ్ కేర్ యాప్ నుండి రీఛార్జ్ చేసుకుంటే, ఈ రెండు ప్రీపెయిడ్ ప్లాన్‌లలో మునుపటి కంటే ఎక్కువ వాలిడిటీని వినియోగదారులు పొందుతారు. మే 11వ తేదీ ఆదివారం మదర్స్ డే సందర్భంగా ఈ ఆఫర్ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించింది.

**రూ.1499 ప్లాన్:**

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఈ రీఛార్జ్ ప్లాన్ రూ.1,499కు వస్తుంది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు 336 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. అయితే, మదర్స్ డే ఆఫర్ కింద వినియోగదారులు ఈ ప్లాన్‌లో 365 రోజులు అంటే పూర్తి సంవత్సరం చెల్లుబాటును పొందుతారు. ఈ ప్లాన్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్‌ల గురించి మాట్లాడుకుంటే, వినియోగదారులు అపరిమిత కాలింగ్, ఉచిత జాతీయ రోమింగ్ ప్రయోజనాన్ని పొందుతారు.

# భారత్ పాక్ ఉద్రిక్తతల నడుమ పసిడి రూటు ఎటువైపు గోల్డ్ రేటు పెరుగుతుందా తగ్గుతుందా



భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, బంగారం ధరలపై ఈ భౌగోళిక-రాజకీయ సంక్షోభం ఎలాంటి ప్రభావం చూపుతుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఇటీవలి రిపోర్టుల ప్రకారం, భారత సైన్యం పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద కేంద్రాలపై క్షిపణి దాడులు జరిపింది, దీనికి ప్రతీకారంగా పాకిస్తాన్ సైన్యం కూడా స్పందించడంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ పరిస్థితుల్లో బంగారం ధరలు పెరుగుతాయా, తగ్గుతాయా అనే విషయాలు తెలుసుకుందాం.. భారత్-పాకిస్తాన్ ఘర్షణలు బంగారం ధరలను పెంచే అవకాశం ఉందని అనేక రిపోర్టులు సూచిస్తున్నాయి. భారత్‌లో బంగారం ధరలు మే 7, 2025న 10 గ్రాములకు రూ. 1,00,750 (99.9% స్వచ్ఛత)కి చేరాయి, ఇది మునుపటి రోజు రూ. 99,750 నుండి రూ. 1,000 పెరుగుదలను సూచిస్తుంది. ఈ పెరుగుదలకు భౌగోళిక ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇండియా-పాక్ సైనిక చర్యలు, ప్రధాన కారణంగా చెప్పబడుతున్నాయి. భారత్, పాకిస్తాన్ రెండూ ప్రపంచంలో అతిపెద్ద బంగారం వినియోగదారులు, కాబట్టి ఈ దేశాల్లో అస్థిరత బంగారం డిమాండ్‌ను పెంచుతుంది. ఉదాహరణకు, 2002లో ఇండియా-పాక్ సరిహద్దు ఉద్రిక్తతల సమయంలో బంగారం ధరలు 27 నెలల గరిష్ట స్థాయికి చేరాయి. అలాగే, 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సమయంలో బంగారం ధరలు 8% పెరిగాయి. ఈ చారిత్రక ఉదాహరణలు యుద్ధ సమయాల్లో బంగారం ధరలు సాధారణంగా పెరుగుతాయని సూచిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా, ఈ ఘర్షణల కారణంగా బంగారం ధరలు మే 6, 2025న ఒక్క రోజులో 3.5% పెరిగి, ఔన్స్‌కు 2,450 డాలర్‌కి చేరాయి. ఈ పెరుగుదలకు ఇండియా-పాక్ ఘర్షణతో పాటు, అమెరికా-చైనా వాణిజ్య చర్చలు, రష్యా-ఉక్రెయిన్ సంఘర్షణ వంటి ఇతర భౌగోళిక సమస్యలు కూడా దోహదపడ్డాయి. భారత రూపాయి విలువ తగ్గడం కూడా బంగారం దిగుమతులను ఖరీదైనదిగా చేస్తుంది, దీనివల్ల దేశీయ ధరలు పెరుగుతాయని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**బంగారం ధరలు తగ్గే చాన్స్ ఉందా?**

అయితే, కొన్ని రిపోర్టులు బంగారం ధరలు తగ్గే అవకాశం ఉందని సూచిస్తున్నాయి. మే 7, 2025న కొన్ని భారతీయ నగరాల్లో బంగారం ధరలు తగ్గాయి. ఉదాహరణకు, ముంబైలో 22-క్యారెట్ బంగారం 10 గ్రాములకు రూ. 90,750, 24-క్యారెట్ రూ. 99,000 వద్ద ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధరలు 1.8% తగ్గి, ఔన్స్‌కు 3,369.65 డాలర్ కి చేరాయి. ఈ తగ్గుదలకు అమెరికా-చైనా వాణిజ్య చర్చలు ఉద్రిక్తతలను తగ్గించడం, ఫెడరల్ రిజర్వ్ రేట్లను మార్చకపోవడం వంటి కారణాలు దోహదపడ్డాయి. ఒకవేళ ఇండియా-పాక్ ఘర్షణలు తగ్గి, రూపాయి విలువ బలపడితే, బంగారం దిగుమతులు చౌకగా మారి, దేశీయ ధరలు తగ్గవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా డాలర్ బలపడటం కూడా బంగారం ధరలను తగ్గించే అంశం. డాలర్ బలంగా ఉన్నప్పుడు, ఇతర కరెన్సీలతో బంగారం కొనుగోలు ఖరీదైనదిగా మారుతుంది, దీనివల్ల డిమాండ్ తగ్గుతుంది. అలాగే, భారత్‌లో లాభాల స్వీకరణ (ప్రాఫిట్ బుకింగ్) కారణంగా కొన్ని ప్రాంతాల్లో ధరలు తగ్గాయి. ఒకవేళ ఈ ఘర్షణలు స్వల్పకాలికంగా ఉంటే, మార్కెట్ విశ్వాసం పెరిగి, బంగారం ధరలు తగ్గే అవకాశం ఉంది.


**భారత్-పాక్ ఘర్షణల ప్రభావం**

భారత్-పాకిస్తాన్ ఘర్షణలు కేవలం బంగారం ధరలపైనే కాక, ఆర్థిక వ్యవస్థలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయి. భారత్‌లో రక్షణ బడ్జెట్ పెరగడం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఆలస్యం కావడం వంటివి ఆర్థిక వృద్ధిని పరిమితం చేయవచ్చు. పాకిస్తాన్‌లో 22 బిలియన్ డాలర్ల బాహ్య రుణ ఒత్తిడి, రెమిటెన్స్‌లపై ఆధారపడటం వంటి సమస్యలు ఆర్థిక సంక్షోభాన్ని తీవ్రతరం చేయవచ్చు. ఈ ఆర్థిక అస్థిరత బంగారం డిమాండ్‌ను మరింత పెంచుతుంది, ఎందుకంటే ఈ రెండు దేశాలు బంగారం ఆధారిత సంస్కృతులను కలిగి ఉన్నాయి, పండుగలు, వివాహాల సమయంలో బంగారం కొనుగోళ్లు గణనీయంగా పెరుగుతాయి.

**నిపుణులు ఏమంటున్నారు..?**

కొందరు నిపుణులు ఈ ఘర్షణలు తీవ్రమైతే బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు. ఉదాహరణకు, ఆసియా టైమ్స్ రిపోర్ట్ ప్రకారం, ఈ ఘర్షణలు మరింత తీవ్రమైతే బంగారం ధరలు పెరగవచ్చు. అయితే, కోటక్ సెక్యూరిటీస్ నిపుణురాలు కైనత్ చైన్‌వాలా, ఒకవేళ ఉద్రిక్తతలు తగ్గితే, రూపాయి బలపడి, దేశీయ బంగారం ధరలు అంతర్జాతీయ ధరలతో పోలిస్తే గణనీయంగా తగ్గవచ్చని అభిప్రాయపడ్డారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేట్లను తగ్గించే అవకాశం ఉంటే, బంగారం ధరలు మరింత ఆకర్షణీయంగా మారవచ్చని కొందరు విశ్లేషకులు సూచిస్తున్నారు

# సిందూరం అంటే ఏమిటి దీని ప్రత్యేకత ఏమిటి



వెర్మిలియన్ రెండు రకాలు, మొదటిది సహజమైనది. రెండవది కృత్రిమ వెర్మిలియన్. ఎండిన ఒంటె పండ్ల విత్తనాలనుcబాగా ఎండబెట్టి, తరువాత రుబ్బుతారు. దీని తరువాత, పసుపు, సున్నం, పాదరసం కలిపి వెర్మిలియన్ తయారు చేస్తారు. ఇప్పుడు వెర్మిలియన్‌లో రసాయనాలను ఉపయోగించడం.. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారతదేశం ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. భారతీయ సంస్కృతిలో సిందూరానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. భారతీయ స్త్రీలలో సింధూరం అదృష్టానికి చిహ్నంగా పరిగణిస్తారు. దీనిని ఇంగ్లీషులో వెర్మిలియన్ అంటారు. దీనికి మతపరమైన ప్రాముఖ్యత కూడా ఉంది, కానీ వెర్మిలియన్ ఎలా తయారు చేస్తారు? దానిని ఎక్కడ పండిస్తారో మీకు తెలుసా? దాని గురించి తెలుసుకుందాం. ఈ వ్యాపారం బాగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గురించి తెలుసుకుందాం.

**ఈ ప్రత్యేక చెట్టు విత్తనాల నుండి సింధూరం తయారీ:**

సింధూరం చెట్టు గింజల నుండి తయారవుతుంది. ఈ చెట్టును కుంకుమ చెట్టు లేదా ఒంటె చెట్టు అంటారు. ఇది ఒక ఔషధ మొక్క, దీని వృక్షశాస్త్ర నామం బిక్సా ఒరియానా. ఇది జామ చెట్టును పోలి ఉంటుంది. ఇది 20 నుండి 25 అడుగుల పొడవు ఉంటుంది. ఒక చెట్టు నుండి ఒకటిన్నర కిలోగ్రాముల వరకు వెర్మిలియన్ విత్తనాలు వస్తాయి. సాధారణంగా దీని విత్తనాలను రంగులు అంటే వర్ణద్రవ్యం తయారు చేయడానికి ఉపయోగిస్తారు. ప్రారంభ దశలో ఈ విత్తనం ఆకుపచ్చ రంగులో ఉంటుంది. తరువాత క్రమంగా ఎరుపు రంగులోకి మారుతుంది.

**వ్యవసాయం ఎక్కువగా ఎక్కడ ?**

వెర్మిలియన్ చెట్టును సూర్యకాంతి ఎక్కువగా ఉండే ప్రదేశంలో పెంచుతారు. భారతదేశంలో దీనిని ఎక్కువగా మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్‌లలో సాగు చేస్తారు. వెర్మిలియన్ మొక్కకు అనేక ఔషధ ప్రాముఖ్యత కూడా ఉంది. దీనిని సిందూరి అని కూడా అంటారు. సౌందర్య సాధనాలలో దీనిని లిప్‌స్టిక్, హెయిర్ డై, నెయిల్ పాలిష్, లిక్విడ్ వెర్మిలియన్ తయారీకి ఉపయోగిస్తారు. దీనితో పాటు దీని సహజ రంగును పెయింట్ల తయారీలో కూడా ఉపయోగిస్తారు. దీని మొక్కను విత్తనాలు, కోత నుండి పండిస్తారు. మీరు దానిని విత్తనాల నుండి పండిస్తే మీరు దానిని ఇంట్లో ఒక కుండ నేలలో నాటవచ్చు. సింధూరాన్ని ముందుగా తయారుచేసిన పెన్ను సహాయంతో కూడా అప్లై చేయవచ్చు.

# మళ్లీ షాకిచ్చిన బంగారం ఒక్కరోజులోనే భారీగా పెరిగిన ధరలు.. తులం ఎంత ఉందంటే



భారతీయులకు బంగారం అంటే ఎంతో ఆసక్తి ఉంటుందన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పసిడి కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. కానీ ఈ సమయంలోనే సామాన్యులకు షాకిస్తున్నాయి బంగారం ధరలు. కొన్ని రోజులుగా పరుగులు పెడుతూ ఊహించని విధంగా ధరలలో మార్పు చోటు చేసుకుంటుంది. బంగారం ధరలు మళ్లీ షాకిస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం నెమ్మదిగా తగ్గుతూ వచ్చిన పసిడి.. ఇప్పుడు ఊహించని విధంగా పెరిగింది. నిన్న ఒక్క గోల్డ్ రేట్స్ లో మార్పులు జరగ్గా.. ఈరోజు అంటే శుక్రవారం ఉదయం స్వల్పంగా పెరిగాయి. దేశీయ మార్కెట్లో శుక్రవారం ఉదయం 7 గంటల సమయానికి 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ. 99,610కు చేరింది. దీంతో అటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లోనూ పసిడి ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఉదయం హైదరాబాద్?లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610కు చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.91,460 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది. అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రూ.91,310 చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,760కు చేరింది. ఇక బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610 వద్ద కొనసాగుతుంది. అలాగే చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.91,310కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది.

**వెండి ధరలు..**

హైదరాబాద్?లో కిలో వెండి ధర రూ.1,10,900

# ఆ విషయంలో జపాన్‌ను అధిగమించిన భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థాన



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో.. భారతదేశం 2025 నాటికి జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ ఏప్రిల్ 2025లో ఈ సమాచారం విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం, భారతదేశ నామమాత్రపు 4187.017 బిలియన్లకు పెరుగుతుంది. మరోవైపు, జపాన్ జిడిపి 4186.431 బిలియన్లుగా అంచనా వేసింది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. జిడిపి పరంగా భారతదేశం తరువాత అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ ఉన్నాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకారం, రాబోయే సంవత్సరాల్లో భారతదేశం జర్మనీని అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా. 2027 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లను దాటుతుంది. ఆ సమయంలో భారతదేశ 5069.47 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. అదే సమయంలో 2028 లో భారతదేశ జిడిపి 5584.476 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. ఆ సమయంలో జర్మనీ 5251.928 బిలియన్ డాలర్లుగా ఉంటుంది.

**భారతదేశ వృద్ధి రేటు ఎంతగా ఉంటుంది?**

అంచనాల ప్రకారం.. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా రాబోయే పదేళ్ల పాటు తమ స్థానాలను నిలుపుకునే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి 2025 నాటికి భారతదేశ వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. జనవరి ఔట్‌లుక్ నివేదిక దీనిని 6.5 శాతంగా అంచనా వేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6 శాతం వృద్ధి రేటుతో వృద్ధి చెందే ఏకైక ఆర్థిక వ్యవస్థగా ఉంటుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథన్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 2025 ప్రపంచ ఆర్థిక ఔట్‌లుక్ ప్రపంచ వృద్ధి రేటును 2.8 శాతంగా అంచనా వేసిందని అన్నారు. ఇందులో 127 దేశాల వృద్ధి రేటు తగ్గుదల కూడా ఉంది. ఇది ప్రపంచ జిడిపిలో 86 శాతం. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడి చేశారు. భారతదేశం, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును ప్రభావితం చేసే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి భారతదేశ జిడిపి వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. ప్రపంచ బ్యాంకు దీనిని 6.3 శాతంగా అంచనా వేసింది. ఆ తరువాత మూడీస్ కూడా భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును 6.3 శాతానికి సవరించింది. ప్రపంచ ఆర్థిక విధానాలకు సంబంధించిన అనిశ్చితి వినియోగదారులు, వాణిజ్యం, ఆర్థిక పరిణామాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. డోనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి

# ప్రపంచంలోని టాప్ 5 యూట్యూబ్ ఛానెల్స్ ఇవే! నంబర్ 1లో ఏదో తెలుసా




తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం.. 2005లో ప్రారంభించినప్పటి నుండి యూట్యూబ్ ప్రపంచవ్యాప్తంగా వినోదం, విద్య, సమాచారానికి అత్యంత ఇష్టపడే మాధ్యమంగా మారింది. మీరు నవ్వాలనుకున్నా, తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం. ఇది నంబర్ 1: మిస్టర్ బీస్ట్ అని పిలువబడే జిమ్మీ డోనాల్డ్‌సన్ ప్రస్తుతం %శీబుబఎవ%లో అత్యధికంగా సభ్యత్వం పొందిన సృష్టికర్త. ఇది నంబర్ 1 స్థానంలో ఉంది. అతను తన %శీబుబఎవ% ఛానెల్‌ను 20 ఫిబ్రవరి 2012న ప్రారంభించాడు. అతని ఛానెల్‌లో 842 వీడియోలు ఉన్నాయి. అతని ఛానెల్‌కు 391 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. మిస్టర్ బీస్ట్ తన అద్భుతమైన సవాళ్లు, మిలియన్ డాలర్ల బహుమతులు, అద్భుతమైన విన్యాసాలకు ప్రసిద్ధి చెందాడు. అతను 2017 లో 100,000 సార్లు లెక్కించిన తర్వాత సంచలనం సృష్టించాడు. అలాగే అప్పటి నుండి అతని వీడియోలు నిరంతరం వైరల్ అవుతున్నాయి. ఫోర్బ్స్ ప్రకారం.. అతని నికర విలువ దాదాపు 1 బిలియన్. టి-సిరీస్: రెండవ స్థానంలో భారతీయ సంగీత లేబుల్, చలనచిత్ర నిర్మాణ సంస్థ అయిన %u%-సిరీస్ ఉంది. దీని ఛానెల్ బాలీవుడ్ పాటలు, సినిమా ట్రైలర్లు, మ్యూజిక్ వీడియోలతో నిండి ఉంది. ఈ ఛానెల్ హిందీ, పంజాబీ, ఇతర భాషలలోని పాటలతో భారతీయ, ప్రపంచ ప్రేక్షకులను కలుపుతుంది. ఈ ఛానెల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్యలో తర్వాత రెండవ స్థానంలో ఉంది. %u%-సిరీస్ ఛానెల్‌లో దాదాపు 2200 వీడియోలు ఉన్నాయి. అదే సమయంలో ఈ ఛానెల్‌కు 293 మిలియన్ల మంది సభ్యులు ఉన్నారు. కోకోమెలాన్: పిల్లలకు అత్యంత ప్రజాదరణ పొందిన ఛానెళ్లలో కోకోమెలాన్ ఒకటి. అతని ఛానెల్‌లో దాదాపు 1400 వీడియోలు ఉన్నాయి. ఈ ఛానెల్ 2006లో ప్రారంభించారు. దీని యానిమేటెడ్ నర్సరీ రైమ్స్, విద్యా పాటలు దీనిని మూడవ స్థానానికి తీసుకువచ్చాయి. రంగురంగుల గ్రాఫిక్స్, ఆకర్షణీయమైన బాణీలు, సరళమైన భాష పిల్లలను మళ్లీ మళ్లీ వచ్చేలా చేస్తాయి. దాని "బాత్ సాంగ్" వీడియో 5 బిలియన్లకు పైగా వీక్షించారు. సెట్ ఇండియా: సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్ ఇండియా ఒక ప్రముఖ హిందీ వినోద ఛానల్. ఇది టీవీ షోలు, రియాలిటీ షోలు, డ్రామా సీరియల్స్‌కు బాగా ప్రాచుర్యం పొందింది. ఈ ఛానెల్ భారతీయ టెలివిజన్ ప్రపంచంలో ఒక పెద్ద పేరు, 24/7 వినోదానికి ప్రసిద్ధి చెందింది. దయానా కిడ్స్ షో: కిడ్స్ దయానా షోలో చిన్న అమ్మాయి దయానా, ఆమె సోదరుడు రోమా సరదాగా, సృజనాత్మకంగా ఉండే వీడియోలలో కనిపిస్తారు. పిల్లల వినోదం కోసం రూపొందించిన ఈ ఛానెల్ అనేక భాషలలో అందుబాటులో ఉంది. ప్రపంచవ్యాప్తంగా పిల్లల మొదటి ఎంపికగా మారింది. యానిమేషన్, లైవ్ యాక్టింగ్, సంగీతం అద్భుతమైన కలయిక దీనిని ప్రత్యేకంగా చేస్తుంది.


# భారతదేశంలో రైళ్లకు వేర్వేరు పేర్లు ఎలా పెడతారో తెలుసా



రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు.. భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు. భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు.

**1 / 6**

రైలు పేరు అది ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా ఉంటుంది. రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే, ఆ రైలుకు దాని పేరు పెట్టారు.



బనారస్ నుండి బయలుదేరే రైలుకు కాశీ విశ్వనాథ్ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. అయితే వైశాలి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు బీహార్‌లోని వైశాలిలోని బౌద్ధ పవిత్ర స్థలం పేరు పెట్టారు. ఇది కాకుండా కొన్ని రైళ్లకు వారసత్వం, సంస్కృతి, కవితలు, పుస్తకాలు, నవలల పేర్లు కూడా పెట్టారు. రైలు పేరు అది ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా ఉంటుంది. రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే, ఆ రైలుకు దాని పేరు పెట్టారు. బనారస్ నుండి బయలుదేరే రైలుకు కాశీ విశ్వనాథ్ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. అయితే వైశాలి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు బీహార్‌లోని వైశాలిలోని బౌద్ధ పవిత్ర స్థలం పేరు పెట్టారు. ఇది కాకుండా కొన్ని రైళ్లకు వారసత్వం, సంస్కృతి, కవితలు, పుస్తకాలు, నవలల పేర్లు కూడా పెట్టారు.

**2 / 6**

రాజధాని ఎక్స్‌ప్రెస్: రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ, ఇతర రాష్ట్ర రాజధానుల మధ్య నడుస్తుంది. అందుకే ఈ రైళ్లను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు అని పిలుస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ గరిష్టంగా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఇది భారతదేశంలోని అత్యున్నత స్థాయి రైళ్లలో ఒకటిగా పరిగణిస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్: రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ, ఇతర రాష్ట్ర రాజధానుల మధ్య నడుస్తుంది. అందుకే ఈ రైళ్లను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు అని పిలుస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ గరిష్టంగా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఇది భారతదేశంలోని అత్యున్నత స్థాయి రైళ్లలో ఒకటిగా పరిగణిస్తారు.

**3 / 6**

శతాబ్ది ఎక్స్‌ప్రెస్: భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 100వ జయంతి సందర్భంగా ప్రారంభించినందున ఈ రైలుకు శతాబ్ది ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ఈ రైలు 400 నుండి 800 కిలోమీటర్ల పరిధిలో నడుస్తుంది. శతాబ్ది ఎక్స్‌ప్రెస్: భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 100వ జయంతి సందర్భంగా ప్రారంభించినందున ఈ రైలుకు శతాబ్ది ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ఈ రైలు 400 నుండి 800 కిలోమీటర్ల పరిధిలో నడుస్తుంది.

**4 / 6**

దురంతో ఎక్స్‌ప్రెస్: బెంగాలీలో దురంతోను అన్‌స్టాపబుల్ అంటారు. ఈ కారణంగా ఈ రైలుకు దురంతో ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. దురంతో ఎక్స్‌ప్రెస్ దాని ప్రయాణంలో కొన్ని స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. అలాగే రైళ్లకు పవిత్ర స్థలాల పేర్లే కాకుండా నవలల పేర్లు కూడా పెడతారు. ఉదాహరణకు గొడాన్ ఎక్స్‌ప్రెస్, ఈ రైలుకు ప్రసిద్ధ హిందీ నవల గొడాన్ పేరు పెట్టారు. ఈ రైలు ముంబై, గోరఖ్‌పూర్ మధ్య నడుస్తుంది. ఇది 34 గంటల్లో మొత్తం 1729 కిలోమీటర్ల ప్రయాణాన్ని కవర్ చేస్తుంది. ఈ రైలు 22 స్టేషన్లలో ఆగుతుంది. దురంతో ఎక్స్‌ప్రెస్: బెంగాలీలో దురంతోను అన్‌స్టాపబుల్ అంటారు. ఈ కారణంగా ఈ రైలుకు దురంతో ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. దురంతో ఎక్స్‌ప్రెస్ దాని ప్రయాణంలో కొన్ని స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. అలాగే రైళ్లకు పవిత్ర స్థలాల పేర్లే కాకుండా నవలల పేర్లు కూడా పెడతారు. ఉదాహరణకు గొడాన్ ఎక్స్‌ప్రెస్, ఈ రైలుకు ప్రసిద్ధ హిందీ నవల గొడాన్ పేరు పెట్టారు. ఈ రైలు ముంబై, గోరఖ్‌పూర్ మధ్య నడుస్తుంది. ఇది 34 గంటల్లో మొత్తం 1729 కిలోమీటర్ల ప్రయాణాన్ని కవర్ చేస్తుంది. ఈ రైలు 22 స్టేషన్లలో ఆగుతుంది.

**5 / 6**

ఒక నవల పేరు మీద పెట్టబడిన మరో రైలు అరణ్యక్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలుకు ప్రసిద్ధ బెంగాలీ నవల అరణ్యక్ పేరు పెట్టారు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్, భోజుదిహ్ జంక్షన్ మధ్య నడుస్తుంది. ఇది నాలుగున్నర గంటల్లో 281 కి.మీ. దూరాన్ని కవర్ చేస్తుంది. ఒక నవల పేరు మీద పెట్టబడిన మరో రైలు అరణ్యక్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలుకు ప్రసిద్ధ బెంగాలీ నవల అరణ్యక్ పేరు పెట్టారు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్, భోజుదిహ్ జంక్షన్ మధ్య నడుస్తుంది. ఇది నాలుగున్నర గంటల్లో 281 కి.మీ. దూరాన్ని కవర్ చేస్తుంది.

అఖండ భూమి



# బన్నీతో బాలీవుడ్ హీరో... ఇక బాక్సాఫీస్ తగలబడిపోద్ది



ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో ప్రస్తుతం టాప్ నిర్మాణ సంస్థల్లో ఒకటి హెూంబలే ఫిల్మ్స్. ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో ప్రస్తుతం టాప్ నిర్మాణ సంస్థల్లో ఒకటి హెూంబలే ఫిల్మ్స్. కేజీఎఫ్ సినిమాలు, సలార్, తాజాగా మహావతార నరసింహ సినిమాలు ఈ నిర్మాణ సంస్థ నుంచే వచ్చి భారీ హిట్లు కొట్టాయి. దీంతో శాండల్‌వుడ్ లో హెూంబలే సంస్థకు ఓ క్యాలిబర్ క్రియేట్ అయ్యింది. అలాగే రెబల్ స్టార్ ప్రభాస్ తోనూ ఫ్యూచర్ లో ఇంకో రెండు సినిమాలు చేయనున్నట్లు ఇటీవల ప్రకటించారు. తాజాగా మరోవార్త సంచనలం సృష్టిస్తుంది. ఈ నిర్మాణ సంస్థ బాలీవుడ్ కింగ్ షారుఖ్ ఖాన్, దక్షిణ భారత ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ కాంబోలో మల్టీ స్టారర్ మూవీ ప్లాన్ చేస్తున్నట్లు కన్నడ ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం సాగుతుంది. అలాగే ఈ సినిమాకు సెన్సేషనల్ డైరెక్టర్, కేజీఎఫ్, సలార్ ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించనున్నారని టాక్ వినిపిస్తుంది. ఈ కాంబోలో ఈ ప్రాజెక్ట్ పాన్ఇండియా స్థాయిని మించి తెరకెక్కనుందని టాక్. ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఈ సినిమా బాక్సాఫీస్ ను షేక్ చేస్తుందని అంటున్నారు. అందుకే హెూంబలే ఫిల్మ్స్ ఇప్పటికే ఈ కాంబోను ఒప్పించే పనిలో పడిందట. ఈ ప్రాజెక్ట్ పై చర్చలు కూడా ప్రారంభించినట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఇప్పటికే బన్నీ, షారుఖ్ దృష్టికి తీసుకెళ్లాయని సమాచారం. ప్రశాంత్ నీల్ పవర్ ఫుల్ దర్శకత్వంలో ఈ సినిమా యాక్షన్ సీక్వెన్స్ గా తెరకెక్కుతుందని, అలాగే ఇది భారతీయ సినీ ఇండస్ట్రీలో కొత్త బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తుందని అంటున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్ గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కానీ, ఇంతటీ భారీ కాస్ట్ ఉన్న ప్రాజెక్ట్ ఊహించుకుంటేనే ఫ్యాన్స్ కు గూస్ బంప్స్ వస్తున్నాయి. కానీ ఒకవేళ ఈ సినిమా గానీ ఓకే అయితే మాత్రం ఈ డికేడ్ లోనే భారీ యాక్షన్ సినిమా అయ్యే ఛాన్స్ ఉంది. మరోవైపు, ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. ఇది సన్ పిక్చర్స్ పై రూపొందుతుంది. ఈ సినిమా ఇంటర్నేషనల్ లెవెల్ లో తెరెకెక్కిస్తున్నారు. దీపికా పదుకొణె హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే షారుఖ్ కింగ్ సినిమాతో బిజీగా ఉన్నారు. ఇటీవల ఆయన జాతీయ ఉత్తమ నటుడు అవార్డు కూడా గెలుచుక్నురు. జవాన్ సినిమాలో నటనకుగానూ షారుఖ్ కు ఈ పురస్కారం దక్కింది.

# శృతిమించితే తప్పదు శిక్ష.. ఆసక్తి పెంచుతున్న ప్రియాంక కొత్త పోస్ట్!



ఒకప్పుడు బాలీవుడ్ లో సినిమాలు చేసి.. ఆ తర్వాత హాలీవుడ్ లో వరుస సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ గ్లోబల్ స్టార్ గా పేరు సొంతం చేసుకుంది ప్రియాంక చోప్రా. ఈమధ్య మళ్లీ ఇండియాలో కూడా సత్తా చాటడానికి సిద్ధమైంది.. అందులో భాగంగానే సౌత్ లో అందులోనూ తెలుగులో ఒక పాన్ ఇండియా సినిమా చేస్తోంది. అదే ఎస్ఎస్ఎంబి 29. రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో వస్తున్న ఈ ఎస్ఎస్ఎంబి 29 మూవీలో ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తోంది. అలాగే ఇందులో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా రాబోతున్న ఈ సినిమాలో తన పార్ట్ లో కొంత భాగం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈమె.. ఇప్పుడు మరొకసారి ఇండియాలో అడుగు పెట్టింది. మిగిలిన షూటింగ్ కోసం ఇండియాలో అడుగుపెట్టిన ప్రియాంక చోప్రా.. తన కూతురితో ఇండియాకి చేరుకున్నట్టు ఫోటోలను ఇంస్టాగ్రామ్ ద్వారా పంచుకుంది..ఇదిలా ఉండగా.. ఈ సినిమా ప్రారంభం అయినప్పటి నుండి ప్రియాంక చోప్రా ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. అందులో భాగంగానే.. రీసెంట్ గా ప్రియాంక చోప్రా తన సోషల్ మీడియా ఖాతాలో పెట్టిన ఒక మిస్టీరియస్ పోస్ట్ అందరిలో కొత్త అనుమానాలు రేకెత్తిస్తోంది. మరి ఇంతకీ ప్రియాంక చోప్రా పెట్టిన ఆ పోస్టులో ఏముంది అనేది చూస్తే..“నేను అందరిపై ప్రేమతోనే ఉంటాను. అందర్నీ అర్థం చేసుకుంటాను. కానీ నన్ను ఎవరైనా అగౌరవ పరిస్తే వారితో నా రిలేషన్ ని కట్ చేసుకుంటాను.. వారిని దూరం చేసుకోవడానికి రెండు సార్లు ఆలోచించను. అలాంటి వారిని దూరం పెట్టడంలో నాకు ఎలాంటి సమస్య లేదు.. శృతిమించితే శిక్ష తప్పదు “ అంటూ పెట్టింది. అంతేకాకుండా ఆ నోట్ తో పాటు “లాల్.. ఇంకెవరైనా సంబంధం కలిగి ఉన్నారా” అనే క్యాప్షన్ కూడా జోడించింది.అయితే ప్రియాంక చోప్రా పెట్టిన పోస్ట్ క్షణాల్లో వైరల్ అవ్వడంతో చాలామంది నెటిజన్లు ఇదేంటి ప్రియాంక చోప్రా ఇలాంటి పోస్ట్ పెట్టింది. ఆమె తన వ్యక్తిగత జీవితంలో ఏమైనా సమస్యలు ఎదుర్కొంటోందా? భర్తతో సమస్యలా? లేకపోతే తన ప్రొఫెషనల్ లైఫ్ లో ఎవరితోనైనా సమస్యలు ఎదుర్కొంటోందా? అనే అనుమానం ఈ పోస్ట్ చూసిన చాలా మందిలో కలుగుతోంది. అయితే ప్రియాంక చోప్రా ఇంతటితో ఆగకుండా మరో పోస్ట్ కూడా పెట్టింది. అదేంటంటే..”తిరుగుబోతు కంటే ఒక బిచ్చగాడు ఎంతో బెటర్” అన్నట్లుగా పెట్టింది. అయితే ప్రియాంక పెట్టిన ఈ పోస్టులన్నీ చూస్తూ ఉంటే మాత్రం ఆమె ఏదో విషయంలో గట్టిగానే హర్ట్ అయినట్టు అర్థం అవుతుంది. మరి ప్రియాంక చోప్రా పెట్టే పోస్టులు ఎవరిని ఉద్దేశించి పెడుతోంది అనేది తెలియాల్సి ఉంది. ఇక ప్రియాంక చోప్రా రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తన బాల్యంలో ఎదుర్కొన్న చేదు సంఘటనల గురించి కూడా బయట పెట్టింది.

# విజయ్ దేవరకొండ మీద నెగటివిటి పోయిందా?



హీరోగా ఎంట్రీ ఇచ్చి తక్కువ టైమ్ లోనే ఎక్కువ క్రేజ్ సంపాదించుకున్నాడు. ఏకంగా స్టార్ హీరోగా మారాడు. ఇదంతా ఎవరి కోసమో ఇప్పటికే అర్థమైపోయింటుంది. ఆయనే విజయ్ దేవరకొండ. ఎలాంటి సినీ బ్యాక్ గ్రౌండ్ లేదు.. కానీ సినిమాల్లో నటించాలనే తపన.. అనేక మంది హీరోల్లాగే నిర్మాతల చుట్టూ తిరిగాడు. హీరోగానే కాదు.. ఏ రోల్ అయినా చేస్తానని ఫిక్స్ అయ్యాడు. వచ్చిన చిన్న పాత్రలు వదులుకోకుండా నటించాడు. కట్ చేస్తే.. హీరోగా ఎంట్రీ ఇచ్చి తక్కువ టైమ్ లోనే ఎక్కువ క్రేజ్ సంపాదించుకున్నాడు. ఏకంగా స్టార్ హీరోగా మారాడు. ఇదంతా ఎవరి కోసమో ఇప్పటికే అర్థమైపోయింటుంది. ఆయనే విజయ్ దేవరకొండ. మూవీ రిజల్ట్ తో సంబంధం లేకుండా వరుస సినిమాల్లో నటిస్తున్నారు విజయ్. ఓ రేంజ్ లో క్రేజ్ దక్కించుకుని దూసుకుపోతున్న ఆయన.. ప్రస్తుత యూత్ కు బ్రాండ్ ఐకాన్ గా మారారు. వైవిధ్యమైన కథలు ఎంచుకుంటూ సందడి చేస్తున్న విజయ్.. ఇప్పుడు వివిధ పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉన్నారు. రీసెంట్ గా కింగ్ డమ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన దేవరకొండ బాయ్.. ఇప్పుడు మరో రెండు బడా సినిమాల్లో నటిస్తున్నారు. నువ్విలా సినిమాతో ఇండస్ట్రీలోకి వచ్చిన విజయ్.. ఫస్ట్ రెండు చిత్రాలతో ఎలాంటి గుర్తింపు సంపాదించుకోలేదు. ఆ తర్వాత నాని ఎవడే సుబ్రహ్మణ్యం మూవీతో ఒక్కసారిగా అందరి దృష్టిలో పడ్డారు. పెళ్లి చూపులు మూవీతో హీరోగా మారిన విజయ్.. అర్జున్ రెడ్డి సినిమాతో కొత్త ట్రెండ్ సెట్ చేశారు. బాక్సాఫీస్ వద్ద వేరే లెవెల్ హిట్ ను సొంతం చేసుకున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక సినిమాల్లో నటిస్తూ ఫుల్ గా సందడి చేస్తున్నారు. అదే సమయంలో విజయ్ లో ఇప్పుడు చాలా ఛేంజ్ వచ్చిందని సినీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఈ మధ్య డౌన్ టు ఎర్త్ లో మాట్లాడుతున్నారనే చెప్పాలి. నిజానికి.. విజయ్ కు సోషల్ మీడియా లో కాస్త నెగిటివిటీ ఉండేది. యాటిట్యూడ్ సహా వివిధ విషయాల్లో ట్రోల్స్ వచ్చేవి. కొంతమంది ఆడియన్స్, నెటిజన్లు.. ఆయనను చాలా విమర్శించేవారు. విజయ్ కు యాటిట్యూడ్ ఎక్కువగా ఉందనే అనేవారు. లైగర్ టైమ్ లో అది చాలా కనిపించింది. యాంటీ ఫ్యాన్స్ కూడా క్రియేట్ అయ్యారు. నిజానికి యాటిట్యూడ్ కాదు అది.. విజయ్ ఎప్పుడూ హానెస్ట్ గా మాట్లాడుతుంటారు. తనకు ఏం అనిపిస్తే అదే బయటకు వ్యక్తపరుస్తారు. మనసులో అనిపించిందే.. ఆయన నోటి నుంచి మాట రూపంలో బయటకు వస్తుంది. దీంతో చాలా నెగిటివిటీ వచ్చేది. అయితే ఆ విషయంలో విజయ్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారో లేక మరేం జరిగిందో తెలియదు గానీ.. ఇప్పుడు చాలా మార్పు కనిపిస్తుందనే చెప్పాలి. ఇప్పుడు కూడా తనకు అనిపించింది మాట్లాడుతున్నా.. అది డౌన్ టు ఎర్త్ గానే ఉంటుంది. మీడియా ముందుకు వచ్చినా, ఏ ఈవెంట్స్ లో అయినా కాస్త డిఫరెంట్ గానే కనిపిస్తున్నారు. యాటిట్యూడ్ అని విమర్శించిన వారి నోళ్లు మూయిస్తున్నారు. ప్రజలకు బాగా చేరువయ్యారు. వాళ్లు కూడా విజయ్ ను బాగా అర్థం చేసుకున్నట్లు కనిపిస్తున్నారు. యాటిట్యూడ్ కాదు.. కేవలం సూటిగా ఏది అనిపిస్తే అదే విజయ్ మాట్లాడుతారని తెలుసుకున్నారు. దీంతో ఇప్పుడు విజయ్ పై ఉన్న నెగిటివిటీ పోయినట్టు కనిపిస్తుంది. ఆయన రీసెంట్ మూవీ కింగ్ డమ్ ప్రమోషన్ల సమయంలో విజయ్ మాట్లాడితే పాజిటివ్ ఎనర్జీ క్రియేట్ అయింది. అ సమయంలో ఇప్పుడు విజయ్ ను టాప్ లో కూర్చోబెట్టేందుకు ఆడియన్స్ కూడా సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తున్నారు.

# అందరూ విలన్ ను చేయాలని చూశారు




అసలు విషయానికొస్తే టాలీవుడ్ లో నటుడిగా మంచి గుర్తింపును సంపాదించుకున్న సత్యదేవ్ హీరోగా మాత్రం తనను తాను ఎలివేట్ చేసుకోలేకపోతున్నారు. సినీ ఇండస్ట్రీకి చాలా మంది వస్తూంటారు. కానీ అందులో కొందరు మాత్రమే తమకంటూ ఓ స్పెషల్ ఐడెంటిటీని క్రియేట్ చేసుకోవాలని ప్రయత్నిస్తూ ఉంటారు. ఆ గుర్తింపు కోసం ఎంత కష్టమైనా సరే ఆలోచించకుండా ముందుకెళ్తూ ఉంటారు. అయితే ఎంత కష్టపడినా సినీ ఇండస్ట్రీలో వారి కష్టానికి తగ్గ గుర్తింపు వస్తుందని చెప్పలేం. దానికి లక్ కూడా కలిసిరావాలి. కింగ్‌డమ్ సినిమాతో మెప్పించిన సత్యదేవ్ అసలు విషయానికొస్తే టాలీవుడ్ లో నటుడిగా మంచి గుర్తింపును సంపాదించుకున్న సత్యదేవ్ హీరోగా మాత్రం తనను తాను ఎలివేట్ చేసుకోలేకపోతున్నారు. సత్యదేవ్ హీరోగా పలు సినిమాలు చేసినప్పటికీ వాటిలో ఏదీ కమర్షియల్ గా బ్లాక్ బస్టర్ అవలేదు. మంచి నటుడు, అంతకు మించిన పెర్ఫార్మర్ కూడా. రీసెంట్ గా వచ్చిన కింగ్‌డమ్ సినిమాతో నటుడిగా మరోసారి ప్రూవ్ చేసుకున్నారు సత్యదేవ్. ఆ టైమ్ లో చాలా బాధేసింది కింగ్‌డమ్ సినిమా రిలీజై మంచి రెస్పాన్స్ అందుకున్న నేపథ్యంలో సత్యదేవ్ రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తనను విలన్ చేయాలని చాలా మంది చూసినట్టు చెప్పారు. ఓ పెద్ద నిర్మాత ఒకరు తనను ఒక సందర్భంలో కలిసి ఆయన నిర్మించే సినిమాలో విలన్ గా చేయమన్నారని, తనకు హీరో అవాలనే కోరిక ఉండటంతో విలన్ గా చేయనని చెప్పానని సత్యదేవ్ చెప్పారు. దానికి ఆ నిర్మాత ఎందుకు విలన్ గా చేసుకోవచ్చు కదా, విలన్ గా అయి, సినిమాలు చేస్తే పెద్ద హీరోలంతా నిన్ను కనీసం మూడు నాలుగు సినిమాల్లో పెట్టుకుంటారు. నీ సినిమాలు ఎలాగూ ఆడవు కదా అని తన ముఖం మీదే చెప్పాడని, ఆయన మాటలకు చాలా బాధేసిందని చెప్పారు. బాగానే యాక్ట్ చేస్తా కదా ఎందుకు నా సినిమాలు ఆడట్లేదనే యాంగిల్ లో మాత్రమే తాను ఆలోచించేవాడినని సత్యదేవ్ చెప్పారు. ఆ కారణంతోనే గాడ్ ఫాదర్ చేశా చుట్టుపక్కల వాళ్లు మత్రం బాగా నటిస్తావు కదా విలన్ అయిపో అనేవారు, కానీ తాను మాత్రం బాగా చేస్తే హీరో అవాలి కానీ విలన్ అవడమేంటనుకునే వాడినని చెప్పారు. అయితే తనకు విలన్ గా చేయడం ఇష్టం లేకపోయినా గాడ్ ఫాదర్ సినిమాలో ఆ రోల్ చేయడానికి ఓ కారణం ఉందని, చిరు సినిమాలో నటిస్తే, డైరెక్టర్ల కంట్లో పడి తనకు అవకాశాలొస్తాయని కన్విన్స్ చేయడంతోనే ఆ సినిమా చేసినట్టు సత్యదేవ్ చెప్పుకొచ్చారు.

# అనసూయని చూసి కన్నీళ్లు పెట్టుకున్న రష్మీ.. దెబ్బకు గొడవలకు క్లారిటీ!



బుల్లితెరపై గత పుష్కర కాలంగా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్న ఏకైక కామెడీ షో జబర్దస్త్. బుల్లితెరపై గత పుష్కర కాలంగా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్న ఏకైక కామెడీ షో జబర్దస్త్. ఈ ఏడాదికి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఒక ఈవెంట్ ను చాలా ఘనంగా నిర్వహించారు నిర్వాహకులు. ఇప్పటికే ఈ ఈవెంట్ కి సంబంధించిన రెండు ఎపిసోడ్లను టెలికాస్ట్ చేయగా.. అవి బాగా ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇప్పుడు మరో ప్రోమోని పంచుకున్నారు. ఈ ప్రోమోలో స్టేజ్ పై అనసూయను చూడగానే రష్మీ కన్నీళ్లు పెట్టుకుంది. ఆమెను హగ్ చేసుకుని తన బాధను వ్యక్తం చేసింది. అంతేకాదు గతంలో ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న వార్తలకు ఒక్కసారిగా క్లారిటీ ఇచ్చారు ఈ లేడీ యాంకర్లు. ప్రస్తుతం ఈ ప్రోమో వైరల్ గా మారింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. జబర్దస్త్ షోలో 9 సంవత్సరాల పాటు యాంకర్ గా చేసి భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది అనసూయ. అయితే అనూహ్యంగా ఈ షోకి బ్రేక్ ఇచ్చి ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ అందరిని ఆకట్టుకుంటోంది . అయితే సినిమాలు చేస్తోంది కానీ బుల్లితెరపై తన ఇష్టాన్ని చంపుకోలేదు. అలా ఈ మధ్య ఒక షోలో జడ్జిగా వ్యవహరించిన విషయం తెలిసిందే. కానీ జబర్దస్త్ షోలో మళ్లీ కనిపించలేదు.. ఇప్పుడు మళ్లీ ఇన్నేళ్ల తర్వాత జబర్దస్త్ షోలో కనిపించడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేవని చెప్పవచ్చు. ఇకపోతే అనసూయ ఇప్పుడు జబర్దస్త్ షోలో పాల్గొనడమే కాకుండా.. తోటి యాంకర్ రష్మితో తనకున్న విభేదాలపై తొలిసారి స్పందించింది. స్టేజ్ పైకి రాగానే అనసూయ మాట్లాడుతూ.. జీవితం బోలెడన్ని అవకాశాలు ఇవ్వదు అంటారు.. అయితే నేను మాత్రం తప్పకుండా ఇస్తుంది అంటాను. నేను కొన్ని ప్యాచెస్ చేయడానికి బ్యాలెన్స్ ఉన్నాయి. అంటూ స్టేజ్ మీదకు వచ్చి రష్మిని హగ్ చేసుకుంది. దీంతో వెంటనే రష్మీ కన్నీళ్లు పెట్టుకుంది. ఆ తర్వాత అనసూయ మాట్లాడుతూ..ఎవరికీ తెలియని కొన్ని విషయాలు ఇప్పుడు ఈ ప్యాచ్అప్ వల్ల తెలిసిపోయేలా ఉన్నాయి.. అయ్యో వీళ్లిద్దరూ మాట్లాడుకోవట్లేదా అని అనసూయ చెబుతుండగానే.. మధ్యలో రష్మీ కలుగజేసుకొని ఇదేదో వాట్సప్ లేదా ఫోన్ చేసి మాట్లాడుంటే అయిపోయేది కదా అని అనింది..అలా అయితే చాలా ఈగోలు అడ్డొస్తాయి.. ఇలా అయితే బెటర్ అంటూ అనసూయ స్టేజ్ పైనే నవ్వేసింది.. మొత్తానికి అయితే ఇందుకు సంబంధించిన ప్రోమో ఇప్పుడు ప్రేక్షకులను ఆకట్టుకొంటుంది. ఈ ప్రోమోతో వీరిద్దరి మధ్య విభేదాలు ఉన్నాయంటూ వచ్చిన వార్తలకు... పులిస్టాప్ పడిందని చెప్పవచ్చు. రష్మీ విషయానికి వస్తే.. ఇప్పటికీ జబర్దస్త్ తో పాటు శ్రీదేవి డ్రామా కంపెనీ వంటి షోలలో యాంకర్ గా చేస్తోంది. ఈమె కూడా మొదట్లో హీరోయిన్ గా ప్రయత్నం చేసినా.. అవకాశాలు తలుపుతట్టక పోయేసరికి జబర్దస్త్ లోకి అడుగు పెట్టింది. ఇక్కడే పలు షోలు చేస్తూ ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తోంది.

# నడుము అందంతో మత్తెక్కిస్తున్న తివారీ



ఈమె రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్‌గా రాణించాలంటే మొదట సోషల్ మీడియాలో పాపులారిటీ దక్కించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. హీరోయిన్‌గా చిన్న సినిమాలో నటించాలి అంటే ఇన్‌స్టాలో మినిమం మిలియన్ ఫాలోవర్స్ ఉండాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియా ద్వారా పాపులారిటీ సొంతం చేసుకున్న వారికి ఆటోమేటిక్‌గా ఆఫర్లు వస్తూ ఉంటాయి. అంతే కాకుండా సోషల్ మీడియాలో వారిని అనుసరించే ఫాలోవర్స్ సంఖ్య ఆధారంగా సినిమాల్లో నటించినందుకు గాను పారితోషికం ఇవ్వడం జరుగుతుంది. అందుకే హీరోయిన్‌గా నటించాలని ఆసక్తి ఉన్న వారు మొదటి నుంచే సోషల్ మీడియాలో తమ అందమైన ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. ప్రస్తుతం బాలీవుడ్ అప్‌కమింగ్ హీరోయిన్ పాలక్ తివారీ గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఈమె రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి కొన్నాళ్లే అయినా అప్పుడే ఈమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా అయిదు మిలియన్‌ల ఫాలోవర్స్ ఉన్నారు. చాలా తక్కువ సమయంలోనే ఈ అమ్మడు ఈ స్థాయి ఫాలోవర్స్‌ను దక్కించుకుంది. అందుకు కారణం ఈమె షేర్ చేసే అందమైన ఫోటోలు అనడంలో సందేహం లేదు. హీరోయిన్‌గా ఇండస్ట్రీలో ఆఫర్లు దక్కించుకుంటూ మెల్ల మెల్లగా కెరీర్‌ను బిల్డ్ చేసుకుంటున్న పాలక్ తివారీ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న అందాల ఆరబోత ఫోటో షూట్స్ కారణంగా ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం.నడుము, నాభి అందాలతో మతి పోగొడుతోంది పాలక్ తివారీ తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ నా సొంతం అంటూ ఈ ఫోటోలతో నిరూపించుకుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ ఫోటోలు, వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. వైట్ డ్రెస్ లో క్లీన్ బ్యూటీ అన్నట్లుగా స్కిన్ షో చేసింది. నడుము, నాభి అందం చూపిస్తూ మతెక్కిస్తున్న ఈ అమ్మడి అందానికి ఫిదా అవుతున్న వారు చాలా మంది ఉన్నారు. సోషల్ మీడియాలో ఇంతగా అందాల ఆరబోత చేస్తున్న పాలక్ తివారీకి పాపం దక్కాల్సిన స్థాయిలో ఆఫర్లు దక్కడం లేదు అనేది కొందరి అభిప్రాయం. సోషల్ మీడియాలో ఇదే రేంజ్ లో అందాల ఆరబోత చేస్తే తప్పకుండా ముందు ముందు అయినా బాలీవుడ్‌లో మోస్ట్ బిజీ హీరోయిన్‌గా ఆఫర్లు సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559